నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం
23 జూన్
2024
పేజీలు 8

# అమరావతి

గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్




సుగంధ ద్రవ్యాల పంటలను పండించడంలో భారతదేశం.ప్రాచీనకాలం నుంచీ ఎంతో ప్రసిద్ధిగాంచింది సుగంధ ద్రవ్యాల సాగు, ఉత్పత్తికి . దేశ సంస్కృతిలో పసుపు పంట ప్రత్యేక స్థానం. పొందింది ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కృష్ణా నదీ తీరంలో ఉన్న డెల్టా ప్రాంతంలోని పలు లంక గ్రామాలు ఎన్నో సంవత్సరాల నుండి నాణ్యమైన పసుపు ను పండిస్తూ గుంటూరు జిల్లా అగ్రగామిగా గుర్తింపు పొందింది. పసుపు పంట ప్రాముఖ్యతను గుర్తించి తెనాలి డివిజన్లోని దుగ్గిరాలలో ప్రభుత్వం పసుపు మార్కెట్ యార్డును నెలకొల్పింది. ఈ యార్డుకు తరలివచ్చి పసుపుకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇక్కడి నుంచి విదేశాలకు కూడా పసుపు ఎగుమతి అవుతుందటంలో అతిశయోక్తి లేదు. రాష్ట్రంలోని పొరుగు జిల్లాల నుంచి కూడా దుగ్గిరాల వచ్చే పసుపు విక్రయించుకుంటున్నారంటే యార్డుకు ఎంతటి ప్రాధాన్యత ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. దీంతోసుగంధద్రవ్యాల్లో రా రాజుగా పేరుగాంచిన. పసుపు రైతులకు చేయూత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ముఖ్యమైన  జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదు. పసుపు రైతుల సమస్యలకు మేలైన పరిష్కారాలు లభిస్తాయన్న ఆశలు సన్నగిల్లి పోతున్నాయి.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# దుగ్గిరాలలో పసుపు బోర్డు జాడేది..?

- సన్న గిల్లుతున్న రైతుల ఆశ
- దుగ్గిరాల యార్డ్ పసుపుకు. భలే గిరాకీ
- లంక గ్రామాల్లో సిరులు చిందిస్తున్న పసుపు
- సుగంధ ద్రవ్యాల్లో రారాజుగా గుర్తింపు
- విదేశాలకు ఎగుమతి అవుతున్న లంక గ్రామాల పసుపు

ప్రాచీనకాలం నుంచీ భారతదేశం సుగంధ ద్రవ్యాల సాగు, ఉత్పత్తికి ప్రసిద్ధి. దేశ సంస్కృతిలో పసుపుది ప్రత్యేక స్థానం. పసుపు సుగంధద్రవ్యాల్లో అత్యంత ముఖ్యమైన వాణిజ్య పంట. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు రైతుల సమస్యలకు మేలైన పరిష్కారాలు లభిస్తాయన్న ఆశలు ఈ ప్రాంత రైతుల్లో చిగురించాయి. కానీ ఈ హామీ ఇంతవరకు దస్త్రం దాటలేదు. ప్రపంచంలో అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు మన దేశమే. ప్రపంచ పసుపు వాణిజ్యంలో భారత్ వాటా 60 శాతానికి పైగా ఉంది. మనదేశంలో రైతులు ముప్ఫై రకాల పసుపును ఇరవై రాష్ట్రాల్లో సాగుచేస్తున్నారు. అందులో గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టా ప్రాంతంలోని లంక గ్రామాల్లో పండే పసుపు కు మంచి డిమాండ్ ఉంది. ఎక్కువగా మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పసుపు పండినప్పటికీ లంక గ్రామాల్లో పండే పసుపును ప్రత్యేకంగా కూరలు, ఇతర వైద్యంలో వాడటం అనాదిగా వస్తోంది దేశవ్యాప్తంగా చూసినట్టయితే పసుపు సాగులో మహారాష్ట్ర మొదటి స్థానంలో, తెలంగాణ రెండో స్థానంలో ఉన్నాయి. 2023-24లో  3.24లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగుచేయగా, సుమారు 11.61లక్షల టన్నుల పసుపు దిగుబడి వచ్చింది. ఇందులో సుమారు రూ.1728 కోట్ల విలువైన 1.534 లక్షల టన్నుల పసుపు, అనుబంధ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అయ్యాయి. ఇందులోనూ లంక ప్రాంతాల్లో పడిన పసుపు ఎగుమతి బాగా జరిగినట్లు తెలుస్తోంది.

మన దేశంలో నాణ్యమైన పసుపు పంట పేరు చెప్పగానే గుర్తుకువచ్చేది- గుంటూరు జిల్లాలోని లంక గ్రామాల రైతులే. ఎన్నో తుఫానులు, ఆటుపోట్లను ఎదుర్కొనిఇక్కడి రైతులు దశాబ్దాల తరబడి విస్తృతస్థాయిలో పసుపును సాగుచేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల, తెనాలి ,వేమూరు నియోజకవర్గాల్లోని పలు, ప్రాంతాల్లోనూ ఈ పంట సాగవుతోంది. 2023-24లో ఈ ప్రాంతంలో దాదాపు 15నుంచి 20వేల ఎకరాల్లో పసుపును సాగు చేయగా,60. వేల టన్నుల దిగుబడి వచ్చింది. రాష్ట్రంలో దీని వినియోగం ఎక్కువగా ఉంటుంది. నాణ్యత ఎక్కువగా ఉండటంతో మిగిలిన దిగుబడి ఇతర రాష్ట్రాలు, విదేశాలకు వెళుతోంది. కొంతకాలంగా పసుపు సాగును అనేక సమస్యలు

మిగతా 3వ పేజీలో




## విజ్ఞాన్స్ యూనివర్సిటీ - సీడాక్‌ల మధ్య అవగాహన ఒప్పందం




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ – బెంగుళూరులోని సీడాక్ ( సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్ కంప్యూటింగ్)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని శనివారం యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీడాక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఎస్‌డీ.సుదర్శన్‌తో వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన విద్యార్థులకు, అధ్యాపకులకు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, ట్రైనింగ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలలో ప్రత్యేక శిక్షణ లభిస్తుందన్నారు. అంతేకాకుండా రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, బిగ్‌డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, రోబోటిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, వీఎల్ఎస్ఐ, ఆర్ఎఫ్ మైక్రోవేవ్, డ్రోన్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్ టెక్నాలజీలను మరింత చేరువ చేస్తామన్నారు. విద్యార్థులకు ఎంపికచేయబడిన టెక్నాలజీలలో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను కూడా అందిస్తామన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా మైనర్ లేదా క్రెడిట్ కోర్సులను వారి సిలబస్‌లో చేర్చుతామన్నారు. ఇండస్ట్రీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు మా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రాక్టికల్‌గా అనుభవాలను కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సీడాక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఎస్‌డీ.సుదర్శన్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. సీడాక్ సైంటిస్ట్–ఎఫ్ హరిబాబు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడోసారి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన జీవీ ఆంజనేయులు





వినుకొండ మేజర్‌న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత విజయం అందుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు శనివారం అసెంబ్లీలో శాసనసభ్యులుగా ప్రమాణస్వీకా రం చేశారు. రాష్ట్ర 16వ శాసనసభ సమావేశాల రెండో రోజు ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆయనతో ప్రమా ణం చేయించారు. వినుకొండ నుంచి మూడో సారి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టిన ఏకైక వ్యక్తిగా కూడా జీవీ ఆంజనేయులు ఈ సందర్భంగా అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు.2009లో తెలుగుదేశం పార్టీ తరపున వినుకొండ నుంచి పోటీ చేసిన జీవీ భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీకి ఏకంగా 51.9శాతం ఓట్లు సాధించారు.తర్వాత 2014 ఎన్నికల్లో ముందు ఎన్నికల ఆధిక్యాన్ని తిరగరాస్తూ ఏకంగా 52.77శాతం ఓట్లతో గెలు పొందారు. మధ్యలో 2019లో ఓడిపోయినా 2024 ఎన్నికల్లో మళ్లీ ప్రభంజనం లాంటి విజయం అందుకున్నారు.30వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో బొల్లా బ్రహ్మనాయుడిపై బదులు తీర్చుకున్నారు.నియోజకవర్గంలోని ఈపూరు మండలం ఇనుమెళ్ల గ్రామం వ్యవసాయ కుటుంబంలో జన్మించిన జీవీ ఆంజనేయులు బీఎస్సీ డిగ్రీ పూర్తి చేశారు. అసెంబ్లీలో దైవసాక్షిగా ప్రమాణం చేసిన జీవీ బయటకు వచ్చిన అనంతరం మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ముఖ్య మంత్రి చంద్రబాబు సారథ్యంలో పనిచేసే అద్భుత అవకాశం రెండోసారి రావడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు.ఈ సదావకా శం ఇచ్చిన నియోజకవర్గం ప్రజలు అందరికీ తన ప్రమాణస్వీకారం సందర్భంగా కృతజ్ఞతా భివందనాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎంతో నమ్మకంతో ప్రజలు ఇచ్చిన అవకాశం, అధికారం ఆఖరిక్షణం వరకు వారికోసమే, వారితోనే అని మాటిస్తున్నా అన్నారు.




**16.347 పోస్టులతో మెగా డీఎస్సీ!**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు జూన్ 13 బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు.. తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారు. మొత్తం 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను త్వరలో విడుదల చేయనున్నారు. గత సర్కార్ వెలువరించిన పాత డీఎస్సీని రద్దు చేశారు. ఈ ఏడాది డిసెంబరు 31 నాటికి డీఎస్సీ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభకుమార్ ప్రసాద్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డీఎస్సీ ప్రకటన నుంచి పోస్టుల భర్తీ వరకు మొత్తం ప్రక్రియను 6 నెలల్లోపే పూర్తి చేస్తారు. ఈ నేపథ్యంలో త్వరలో నోటిఫికేషన్, దరఖాస్తు, పరీక్ష తేదీలు వివరాలతో పూర్తి సమాచారం వెలువడనుంది. 2024 ఎన్నికల ముందు 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రకటన ఇవ్వగా 4,72,487 మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఎన్నికల కోడ్ కారణంగా అది వాయిదా పడింది. ప్రస్తుతం 16,347 టీచర్ పోస్టులు భర్తీకి సిద్ధంగా ఉండటంతో పోటీ అధికంగా ఉంటుంది.

**కేటగిరిల వారీగా పోస్టుల వివరాలు**

- మొత్తం ఖాళీలు 16,347
- సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ) పోస్టులు: 6,371
- పీఈటీ పోస్టులు: 132
- స్కూల్ అసిస్టెంట్స్ పోస్టులు: 7725
- టీజీటీ పోస్టులు: 1781
- పీజీటీ పోస్టులు: 286
- ప్రిన్సిపల్స్ పోస్టులు: 52

**గ్రూప్‌-II సర్వీసుల ఎడిట్ ఆప్షన్**

- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్- II సర్వీసుల రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అప్లికేషన్ ఫామ్‌లో ఏవైనా తప్పులు దొర్లితే వాటిని సరిచేసుకునే సుదవాయం కల్పిం చింది. ఈ ఎడిట్ ఆప్షన్‌ను జూన్ 20వ తేదీ సాయంత్రం 5 గంల వరకు కమిషన్ వెబ్‌సైట్లో అందుబాటులో ఉంటుంది.
- అభ్యర్థులు తమ వివరాలను ఎంటర్ చేసి ఆన్‌లైన్ అప్లికేషన్‌లో తాము చేసిన ప్రతి ఎంట్రీని సరిచూసు కొని, అవసరమైన చోట దిద్దుబాట్లు చేసుకోవచ్చు. ఇప్పుడు ఇచ్చిన ఎడిట్ ఆప్షన్ ద్వారా మాత్రమే అభ్య ర్థులు తమ వివరాలను సరిచేసుకోవాలని, ఆ తర్వాత అప్లికేషన్‌ను సవరించడానికి వచ్చే అభ్యర్థనలను స్వీకరించబోమని టీజీపీఎస్సీ తెలిపింది. అప్లికేషన్‌ను సవరించిన తర్వాత అభ్యర్థులు తమ అప్లికేషన్ ప్రింట్ తీసుకోవాలి.

**తెలంగాణ సీపీగెట్ జులై 5 నుంచి**

- తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో 2024–25 విద్యా సంవత్సరానికి గానూ ఎంఏ, ఎంకాం, ఎంఎస్‌సీతోపాటు ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ తదితర కోర్సుల్లో చేరేందుకు నిర్వహిస్తున్న సీపీగెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 17 తో ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ముగిసింది. సీపీగెట్‌కు ఇప్పటివరకు 52 వేల మంది దరఖాస్తు చేసుకు న్నారు. తెలంగాణ సీపీగెట్ 2024 పరీక్ష జులై 5న జరగనున్నాయి.

**తెలంగాణ గ్రూప్‌-1 ప్రిలిమినరీ పరీక్ష ఆన్సర్ కీ**

- తెలంగాణ గ్రూప్‌-1 ప్రిలిమినరీ పరీక్ష ఆన్సర్ కీ విడుదలైంది. టీజీపీఎస్సీ ఐడీ, హాల్‌టికెట్ నంబర్, పుట్టినరోజు వివరాలు అధికారిక వెబ్‌సైట్లో నమోదు చేసి ఆన్సర్ కీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 'కీ' పై అభ్యర్థుల అభ్యంతరాలను జూన్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారు. ప్రాథ మిక కీపై అభ్యంతరాలు కేవలం ఇంగ్లిష్ భాషలో మాత్రమే స్వీకరిస్తారు.

**ఐసెట్ పరీక్ష ఫలితాలు**

- 2024-25 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి జూన్ 5, 6 తేదీల్లో నిర్వహించిన ఐసెట్ పరీక్ష ఫలితాల్లో 91.92% మంది ఉత్తీర్ణత సాధించారు.

తెలంగాణ ఐసెట్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 86,156 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 77,942 మంది పరీక్ష రాశారు. వారిలో 71,647 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ సారి మొత్తం 42,939 సీట్లు ఉన్నాయి. కౌన్సెలింగ్ నాటికి మరికొన్ని పెరిగే అవకాశం ఉంది. కౌన్సెలింగ్ తేదీలను త్వరలో వెల్లడిస్తారు.

**యథాతథంగా నీట్ కౌన్సెలింగ్**

- నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. వెబ్ కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. జులై 6వ తేదీ నుంచి నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. నీట్ ఫలితాల్లో 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను తొలగిస్తామని వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని ఎన్‌టీఏ సుప్రీంకోర్టుకు తెలిపింది.

బీహార్‌లో నీట్ యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు అందుకు కొందరు అభ్యర్థులు రూ.30 లక్షల చొప్పున ముడుపులు చెల్లించినట్లు ఆరోపణలొచ్చాయి. అయితే దీనిని కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిరాధార వార్తలని తోసి పుచ్చాయి.

**అడ్మిషన్లు రద్దు చేసుకుంటే ఫీజును పూర్తిగా తిరిగి ఇచ్చేయాలి**

- కళాశాలలు,విశ్వవిద్యాలయాల్లోఅడ్మిషన్లు/ మైగ్రేషన్స్‌ను సెప్టెంబరు 30 నాటికి రద్దు చేసుకున్న విద్యా ర్థులకు వారు చెల్లించిన ఫీజును పూర్తిగా తిరిగి ఇచ్చేయాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తెలిపింది. అక్టోబరు 31నాటికి రద్దు చేసుకున్నవారికి రూ.1,000కి మించకుండా తగ్గించు కుని, మిగిలిన ఫీజును తిరిగి ఇచ్చేయాలని చెప్పింది.

**ఏటా రెండుసార్లు అడ్మిషన్లు**

- విదేశాల్లోని విశ్వవిద్యాలయాల తరహాలోనే ఇక నుంచి దేశంలోని యూనివర్సిటీల్లో, ఉన్నత విద్యా సంస్థల్లో కూడా ఏటా రెండుసార్లు అడ్మిషన్లు జరపాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తెలిపింది.

# మంగళగిరిలో కేటుగాళ్లు..!




### నిత్యం మోసాలు దొంగతనాలు..! ఒంటరి మహిళలే టార్గెట్..? పోలీస్ నిఘా ఎక్కడ..?

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్**

నిత్యం మోసాలు దొంగతనాలతో మంగళగిరి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గత మూడు రోజులుగా వివిధ ప్రదేశాలలో చిల్లర దుకాణాలు, వాహనాలు, చైన్ స్నాచింగ్ , చేస్తున్న ఘరానా కేటుగాళ్లు ముఖ్యంగా ఒంటరి మహిళలే టార్గెట్ గా దొంగతనాలకు పాల్పడుతున్నారు. మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం రోడ్డు ప్రక్కన మామిడికాయలు అమ్ముకునే వ్యాపారి వద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి మీ నెంబర్కు ఫోన్ పే చేస్తాను డబ్బులు ఇవ్వాలని కోరగా నాలుగు వేలు తీసుకొని తన ఫ్రెండ్కి ఎవరికో 4 వేలు ఫోన్పే చేసిన దానిని చూపించి గుర్తుతెలియని వ్యక్తి వెళ్లిపోయాడు. తన ఫోన్ పేకి డబ్బులు రాకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన చిరు వ్యాపారి వెంటనే పోలీసులను ఆశ్రయించారు. ఉదయం సమయాలలో మహిళలే టార్గెట్ గా గుర్తుతెలియని కేటుగాళ్లు చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రధాన కూడలిలలో సీసీ కెమెరాలు పని చేయక పోవటం ఉన్న కెమెరాలు పరిమితి మేరకే పనిచేయటం వలన ఘరానా కేటుగాళ్లు పెట్రేగిపోతున్నారు. సరైన సీసీ కెమెరా ఏర్పాట్లు సిబ్బంది కొరత కారణంగా దొంగలను ఛేదించేందుకు పోలీసులు కష్టతరంగా మారుతుందని, పోలీస్ నిఘా ఎక్కువుండని ప్రజలు ఆరోపిస్తున్నారు. శనివారం ఉదయం మంగళగిరి ఎం ఎస్ ఎస్ నగర్లో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు చాకచక్యంగా మహిళ మెడలో ఉన్న వస్తువును దొంగిలించి పారిపోయాడు. గత మూడు రోజులుగా వివిధ ప్రాంతాలలో రోడ్డు ప్రక్కన చిల్లర వ్యాపారస్తులు, ఒంటరి మహిళలనే టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగ్, దొంగతనాలకు, పాల్పడుతున్న వారిపై అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం



**పొన్నూరు మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు శంకర నేత్రాలయం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నందు జరిగే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు . ఈ కంటి వైద్య శిబిరం నందు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శుక్లాల ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని పొన్నూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కంటి వైద్య శిబిరానికి వచ్చువారు తమతోపాటు ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 9849220 386, 6302975 214, 855 85 1521 లకు ఫోన్ చేయవలసిందిగా ఆయన కోరారు.

## బ్రహ్మోత్సవములు ప్రారంభం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక మల్లారెడ్డి నగర్ యం.కె.ఆర్. అయ్యప్పస్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ 9వ వార్షిక బ్రహ్మోత్సవములు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితులు శివకుమార్ శర్మ, చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో మూలవిరాట్కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. గణపతి పూజ, గణపతి హోమం, ధ్వజారోహణం, అగ్నిప్రతిష్టాపన, గోపూజ, కలశారాధన తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి పర్యవేక్షించారు.

## విజ్ఞాన్ నిరులలో యోగా దినోత్సవం



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు పెద్ద పలకలూరు లోని విజ్ఞాన్ నిరుల ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈషా ఫౌండేషన్ ప్రతినిధులు కృష్ణకుమారి, కిరణ్మయి లు విద్యార్థుల చేత వివిధ యోగాసనాలు చేయించారు. యోగ మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని కళాశాల ప్రిన్సిపల్ పాతూరి రాధిక సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారిని భవాని తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ లో కాపు అభ్యర్థులకు రేజర్వేషన్లు కల్పించాలి

**గుంటూరు, మేజర్న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించబోయే డిఎస్సి లో కాపు అభ్యర్థులకు 5% రిజర్వేషన్ కల్పించేలా ఆదేశాలివ్వాలని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. డీఎస్సీ లో కాపు అభ్యర్థులకు మేలుజరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ప్రకటించిన జక్కా రవీంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాపులకు 5% రిజర్వేషన్లు అమలయ్యేలా గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాలిచ్చారని, తదనంతరం ప్రభుత్వం మారటంతో ఆ అంశం మరుగున పడిందని, ఇప్పుడు ఈ అంశంలో చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని రాష్ట్రంలో అధికంగా ఉన్న కాపు మరియు ఉపకులాలకు రిజర్వేషన్లు అమలయ్యేలా చట్టం చేయాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ నుంచే ఈ రిజర్వేషన్లు అమలుచేయాలని ఆయన కోరారు.

# దుగ్గిరాలలో పసుపు బోర్డు జాడేది..?

(మొదటి పేజీ తరువాయి)

చుట్టుముడుతున్నాయి. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు దుంపకుళ్లు, చీడపీడల ఉధృతి పట్టిపీడిస్తున్నాయి. సాగు ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. తొమ్మిది నెలలపాటు ఆరుగాలం శ్రమించి సాగుచేసినా దిగుబడులు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. సరైన గిట్టుబాటు ధర లభించక పసుపు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 'లక్ష్మీ పంట'గా భావించే పసుపు ధర గత పదేళ్లలో గణనీయంగా తగ్గిపోయింది. చాలాసార్లు పెట్టుబడులైనా తిరిగి రావడంలేదు. పసుపు సుగంధద్రవ్యాల విభాగంలో ఉండటంవల్ల కనీస మద్దతు ధరకు భరోసా దక్కడంలేదు. ఫలితంగా గత పదేళ్లలో దీని సాగు లంక గ్రామాల్లో చాలావరకు తగ్గిపోయింది. మద్దతు ధర లభించకపోవడం పట్ల పసుపు రైతుల్లో ఆగ్రహం గూడుకట్టుకొంది. ఈ విషయమై వారు అనేక రూపాల్లో నిరసన వ్యక్తం చేశారు. దాంతో పసుపు పంటకు మద్దతు ధర, మార్కెటింగ్ వసతి, ఎగుమతి అవకాశాల కోసం ప్రత్యేకంగా జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరమీదకు వచ్చింది. 2019 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దీనికోసం తెలంగాణలోని నిజామాబాద్ లోక్సభ స్థానానికి 178 మంది రైతులు నామినేషన్లు వేసి దాదాపు లక్ష ఓట్లు సాధించారు! దాంతో పసుపు బోర్డు ఏర్పాటు అంశం ఎంతో ఆసక్తి రేకెత్తించింది. ఇదిలా ఉండగా కేంద్రం రైతుల ప్రయోజనాలు, పరిశోధనలు, గిట్టుబాటు ధర వంటి అంశాలతో పాటు... పసుపు సహా 52 సుగంధ ద్రవ్యాల కోసం 1987లో కొచ్చిలో సుగంధ ద్రవ్యాల బోర్డును ఏర్పాటుచేసింది. అయినప్పటికీ, పసుపు పంటకు తగిన ప్రాధాన్యం దక్కడంలేదని రైతులు వాపోయారు. కాఫీ, తేయాకు, పొగాకు పంటలకు ఉన్నట్లే పసుపు పంటకూ ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తూ వచ్చారు. నిజామాబాద్లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటూ రైతులు ఏళ్ల తరబడి ఉద్యమించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని ఇటీవల పాలమూరు సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. తదనుగుణంగా కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేయడంతో కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో పసుపు రైతుల దశాబ్దాల కల నెరవేరినట్లయింది. పసుపు, అనుబంధ ఉత్పత్తులపై అవగాహనను, వినియోగాన్ని పెంచడం... మార్కెటింగ్, రవాణా, ఎగుమతి అవకాశాలను వృద్ధి చేయడంతోపాటు పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు జాతీయ పసుపు బోర్డు ఇతోధికంగా తోడ్పడుతుంది. అంతర్జాతీయ స్థాయి నాణ్యత, ఆహార భద్రత ప్రమాణాలతో కూడిన పసుపు ఉత్పత్తులను తయారు చేసేందుకూ దోహదపడుతుంది. రైతులు, ఉత్పత్తిదారుల్లో నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలకు ఈ బోర్డు ప్రత్యేకంగా దృష్టి సారించనుంది.

**పటిష్ఠ ప్రణాళికలతోనే...**

భారత్ నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి సుమారు రూ.8330 కోట్లకు చేరతాయని అంచనా. పసుపు రైతులు ఏళ్ల తరబడి ఒకే రకమైన విత్తనాలను సాగు చేస్తున్నారు. దుంపకుళ్లు, చీడపీడలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని... నాణ్యమైన కర్క్యుమిన్ కలిగి, అధిక దిగుబడులను ఇచ్చే కొత్త వంగడాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం. ఇటువంటి విత్తులను తక్కువ ధరకే పసుపు రైతులకు అందించాలి. ఆ దిశగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలను సమన్వయపరచాలి. వాటి సాయంతో వినూత్న పరిశోధన-అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి. పసుపు దుంపలను తవ్వడం, ఉడకబెట్టడం, ఆరబెట్టడం, కొమ్ములను వేరుచేయడం వంటి ప్రక్రియల్లో ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణ ఇవ్వాలి. ఒడిశాలోని కందమాల్, తమిళనాడులోని ఈరోడ్, మహారాష్ట్రలోని సాంగ్లీ రకాలకు భౌగోళికపరమైన గుర్తింపు ఉంది. ఇటువంటి ప్రత్యేక రకాల సాగు పట్ల దృష్టి సారించాలి. పసుపు పంట సమగ్రాభివృద్ధికి, రైతుల శ్రేయస్సుకు పటిష్ఠ ప్రణాళికలను రూపొందించి, చిత్తశుద్ధితో అమలు చేయాలి. అప్పుడే- పసుపు సాగు సిరులు కురిపిస్తుంది. ఆ దిశగా జాతీయ పసుపు బోర్డు ముందడుగు వేయాలని ఆశిద్దాం.

**ప్రపంచవ్యాప్త గిరాకీ...**

పసుపు దుంపల్లో 'కర్క్యుమిన్' అనే పదార్థం ఉండటంవల్లే అవి బంగారు వర్ణంలో ఉంటాయి. అంతర్జాతీయ విపణిలో అత్యంత గిరాకీ కలిగిన ఈ తరహా పసుపు తెలంగాణలో ఉత్పత్తి అవుతుంది. దీన్ని సాగుచేస్తే బంగారం పండించినట్లేనని గతంలో రైతులు గొప్పగా చెప్పుకొనేవారు. అందుకు తగ్గట్లే 2011లో తులం బంగారం రూ.16,000 ఉండగా, క్వింటాలు పసుపు కూడా అంతే ధర పలికింది! పసుపు సాగు చేయడానికి ఎకరానికి సుమారు 75 వేల రూపాయల వరకు ఖర్చవుతోంది. సుమారు పదహారు క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. బాగా పండితే దిగుబడి పాతిక క్వింటాళ్ల వరకు ఉంటుంది.

## పూర్వ విద్యార్థుల సేవలు అమూల్యం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు అందిస్తున్న సేవలు అమూల్యం అని ఎస్ కే బి ఎం ఎం హై స్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాకనాటి మోహనరావు కొనియాడారు. గుంటూరు నగరం ఏటీ అగ్రహారం ఎస్.కె.బి.ఎం.ఎం మున్సిపల్ హైస్కూల్లో ప్రతిభగల విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం (అలుమిని అసోసియేషన్) ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పదో తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన 21 మంది విద్యార్థులతో పాటుగా 6 నుంచి 9 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... ఉన్నత చదువులు అభ్యసించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి ఏటా స్కాలర్షిప్ లు అందిస్తున్నట్లు సూచించారు. ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. తాము ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాం అనే భావనను విడనాడాలని పేర్కొన్నారు. మొత్తం రూ. 1.45 లక్షల నగదును అందించినట్లు వివరించారు. అనంతరం విద్యార్థులకు నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించారు. పూర్వ విద్యార్థి శైలజ ప్రత్యేకంగా 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి చేతి గడియారం, కొందరికి పెన్నులు అందించారు. అలాగే మరొక పూర్వ విద్యార్థి కన్నా అనూష విద్యార్థులందరికీ వివేకానందుని సూక్తులకు సంబంధించిన పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రామ్ గోపాల్, పూర్వ విద్యార్థులు శైలజ, అనూష, శ్యాంప్రసాద్, ఆళ్ల వీరభద్రరావు, కోటేశ్వరరావు , మధులాల్, రవి, సురేష్, బాషా, సిహెచ్ శ్రీనివాసరావు, భవన్నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను అందలం ఎక్కించింది చంద్రబాబే

**గళ్ళా మాధవి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఆంధ్రప్రదేశ్‌లో బిసిలను గౌరవించి, అందలం ఎక్కించేది చంద్రబాబు మాత్రమే అని, ఇందుకు అయ్యన్న పాత్రుడు, కింజరాపు రామ్మోహ్మన్ నాయుడులకు అతి కీలక పదవులను కట్టబెట్టించి బిసిల గౌరవాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ఘనత చంద్రబా బుదే అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి తెలిపారు. శనివారం 2వ రోజు అసెంబ్లీ సమావేశాలకు గళ్ళా మాధవి హాజరయ్యారు. స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయిన అయ్యన్న పాత్రుడును గళ్ళా మాధవి సభలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... తొలిసారిగా సభలో అడుగుపెట్టిన తనలాంటి వారికి అధ్యక్ష స్థానంలో కూర్చున్న అయ్యన్న పాత్రుడు రాజకీయ అనుభవం మార్గదర్శకంగా పనిచేస్తుందని, తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా ఉన్నారు. ఎన్టీఆర్ కేబినెట్ లోనూ మంత్రిగా పనిచేశారు. 7సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజాసమస్యల పై రాజిలేని పోరాటం చేసారని గళ్ళా మాధవి కొనియాడారు. వైసీపీ ప్రభుత్వం అయ్యన్నను ఎంతో ఇబ్బందులు పెట్టిన కూడా జగన్ రెడ్డి లాంటి నియంతకు అయన తల వంచలేదన్నారు. తెలుగుదేశం పార్టీలో పోరాట వీరులకు అందలం ఎక్కించే సత్తా తెలుగుదేశం పార్టీకే ఉంటుందని గళ్ళా మాధవి తెలిపారు.

# జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డిఈఓ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను డిప్యూటీ డిఇఓ శాంతకుమారి శనివారం సందర్శించారు .10వ తరగతి విద్యార్థులతో పార్టీ అంశాలపై చర్చించారు. విద్యార్థులు ఫుల్ యూనిఫామ్ తో పాఠశాలకు రావడం చాలా బాగుందని ప్రశ్నించారు .పదవ తరగతిలో మండలం ఫస్ట్ మరియు సెకండ్ వచ్చినందుకు విద్యార్థును.లకు అభినందనలు తెలియజేశారు .వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లా. ప్రథమ స్థానంలో ఉండే విధంగా దుగ్గిరాల బాలికల పాఠశాల నుండి మంచి ఫలితాలు తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. తదుపరి పాఠశాలలో రికార్డులను పాఠశాల వాతావరణన్ని పాఠశాల లోనిగదులను పరిశీలన చేశారు.

# యోగాసనాలతో ఎన్నో లాభాలు




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** యోగాసనాల వల్ల మానసిక వికాసంతో పాటు ఎన్నో లాభాలు కలుగుతాయని కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఉమాశ%శీ%కర్ రెడ్డి సూచించారు. అంతర్జాతీయ 10వ యోగా దినోత్సవ వేడుకలు గుంటూరు నగర శివారు చౌడవరం కళ్ళం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగశిక్షకులు మనోహర్ ఆధ్వర్యంలో విద్యార్థులు పలు ఆసనాలు వేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి ఎస్ బి రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి సూర్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో రైల్వే పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- అధికారులతో సమీక్ష
- ఆర్ఓబిలు, ఆర్‌యుబిలపై ఆదేశం
- పెండింగ్ పనులపై మంత్రి ఆరా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలోను ముఖ్యంగా గుంటూరు జిల్లాలోని కేంద్ర ప్రభుత్వ రైల్వే ప్రాజెక్టులు సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బీ అతిధిగృహంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తో కలసి జిల్లాలోని రైల్వే ప్రాజక్టులకు సంబంధించి మంజూరు చేసిన ఆర్ యూ బీ, ఆర్వోబీ పనుల పురోగతి పై రైల్వే, ఆర్ అండ్ బీ, మున్సిపల్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు వద్ద, పెదపలకలూరు వద్ద, మంగళగిరిలో, గుంటూరు నగరంలో శంకర్ విలాస్ సెంటరు, సీతానగర్, నెహ్రూనగర్, సంజీవయ్యనగర్ రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ , శ్యామలనగర్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణాల అనుమతుల వివరాలు, నందివెలుగు రోడ్డులోని రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనుల వివరాలను అధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. పనుల వారీగా అనుమతుల మంజూరుకు రైల్వే శాఖ, ఆర్ అండ్ బీ, స్థానిక సంస్థలు చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర మంత్రి సమీక్షించి అధికారులకు సూచనలు జారీ చేశారు. వందే భారత్ రైలును తెనాలిలో నిలిపి ప్రయాణికులకు సౌకర్యం కల్పించేందుకు రైల్వే ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను కోరారు. గుంటూరు నుండి బెంగుళూరుకు పగటి పూట రైల్వే సౌలభ్యం కల్పించే అంశంపై సమీక్షలో చర్చించడం జరిగింది. మంగళగిరి తెనాలికి రెండు లైన్ల రోడ్డుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు మంత్రి వర్యులు సూచించడం జరిగింది. మరో పక్షం రోజుల్లో మరోసారి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించడం జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోను, జిల్లాలో మంజూరు చేసిన రైల్వే ప్రాజెక్టుల పనులు గత ఐదు సంవత్సరాలుగా కొనసాగటం లేదన్నారు. జిల్లాలోని రైల్వే ప్రాజెక్టుల పనులపై జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తో కలసి రైల్వే, ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించటం జరిగిందన్నారు. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, స్థానిక పరిస్థితులు తదితర అంశాలపై చర్చించటం జరిగిందన్నారు. నగరంలోని శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జి ఆధునీకరణకు ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై కూడ సమీక్షించటం జరిగిందన్నారు. జిల్లాలో పదిహేను వరకు రైల్వే బ్రిడ్జ్ లు రూ.1000 నుంచి 2000 కోట్ల పనులకు సంబంధించి డీపీఆర్ రూపొందించినవి, డీపీఆర్ రూపొందించాల్సిన ఆర్వోబీ, ఆర్ యూ బీ ల ప్రాజెక్టులు, ప్రస్తుతం అవి రైల్వే శాఖలో ఎక్కడ పెండింగ్‌లో ఉన్నాయో తదితర వివరాలను, వాటిని పూర్తి చేయటానికి కాల పరిమితి నిర్దేశించటం జరిగిందన్నారు. బ్రిడ్జ్ లు, రహదారుల నిర్మాణం వలన ఓట్లు రావనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా వీటి గురించి పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దిశా నిర్దేశం ప్రకారం రానున్న పార్లమెంట్ సమావేశంలో వ్యవహరించటం జరుగుతుం దన్నారు. తొలుత కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ కు ఆర్ అండ్ బీ అతిధి గృహం వద్ద జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీకర్ పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. సమావేశంలో గుంటూరు రైల్వే డివిజన్ మేనేజర్ రామకృష్ణ , ఆర్ అండ్ బీ ఎస్ ఈ శ్రీనివాస మూర్తి, సీపీవో శేషశ్రీ, గుంటూరు నగరపాలక సంస్థ ఎస్ ఈ శ్యాం ప్రసాద్, సిటీ ప్లానర్ ప్రదీప్ , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైకాపా కార్యాలయం కూల్చివేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరంలో వైకాపా కార్యాలయం కోసం అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని అధికారులు కూల్చివేశారు. నీటి పారుదల శాఖ స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మాణాన్ని చేపట్టారు. బోట్ యార్డుగా ఉపయోగిస్తున్న స్థలాన్ని తక్కువ లీజుతో వైకాపా కార్యాలయం కోసం అప్పటి జగన్ సర్కార్ కట్టబెట్టింది. ఈ అక్రమ నిర్మాణంపై వైకాపాకు సీఆర్డీఏ నోటీసులు జారీ చేసింది. శనివారం ఉదయం అధికారులు కూల్చివేతలు చేపట్టారు.

**తాడేపల్లి వైకాపా కార్యాలయం.. అసలు వాస్తవాలు**

ఇరిగేషన్ భూమిని ఆక్రమించి, అనధికారికంగా వైకాపా కడుతున్న పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని ఎంటీఎంసీ అధికారులు కూల్చివేశారు. అధికారం అండతో తాడేపల్లిలో 202/ఎ1 సర్వే నంబర్లోని 2 ఎకరాల ఇరిగేషన్ భూమిని పార్టీ కార్యాలయానికి జగన్ కేటాయించుకున్నారు. 2 ఎకరాల్లో భవనాలు కట్టి.. మిగిలిన 15 ఎకరాలు కొట్టేయడానికి వైకాపా నేతలు ప్రణాళిక సిద్ధం చేశారు. స్థలం స్వాధీనానికి ఇరిగేషన్ శాఖ అంగీకారం లేదు. సీఆర్డీఏ, ఎంటీఎంఈ, రెవెన్యూ శాఖలు ఈ భూమిని వైకాపాకు హ్యాండోవర్ చేయలేదు. వైకాపా కార్యాలయ నిర్మాణానికి కనీసం ప్లాన్ కోసం కూడా దరఖాస్తు చేయలేదు. నీటిపారుదల శాఖ భూమిని కబ్జా చేసి.. ఏ ఒక్క అనుమతి లేకుండా కార్యాలయ నిర్మాణం చేపట్టారు. వైకాపా కబ్జాలపై తెదేపా గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ, ఎంటీఎంసీ కమిషనర్లను కోరారు. దీంతో ఎంటీఎంసీ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు.

# సభాపతి అయ్యన్నకు ప్రత్యేక అభినందనలు: జీవీ

వినుకొండ,మేజర్‌న్యూస్



నూతన సభాపతిగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడికి శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. శాసనసలో తన ప్రమాణస్వీకారం,స్పీకర్‌గా అయ్యన్న బాధ్యతల స్వీకారం సందర్భంగా ఆయనతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ 7సార్లు ఎమ్మెల్యేగా,16 సంవత్సరాలు మంత్రిగా,ఒకసారి ఎంపీగా పనిచేసి రాష్ట్రాభివృద్ధిలో ఎంతో భాగస్వామ్యం అయ్యారని కొనియాడారు.అయ్యన్నకు ఉన్న అపార అనుభవంతో శాసనసభను గౌరవ సభగా తీర్చిదిద్దుతారని అందరూ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.మరీ ముఖ్యంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శాసనసభను కౌరవ సభగా మార్చారని, ఇప్పుడు మన ప్రభుత్వంలో తిరిగి గౌరవ సభగా తీర్చిదిద్దుతారని అన్నారు.ఉన్నత ఆశయాలు కలిగిన అయ్యన్నపాత్రుడు లాంటివారు ఈ సభకు అధిపతి కావడం అందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.సభా సంప్రదాయాలు ఉట్టిపడేలా సభను ముందుకు నడిపిస్తారని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై అర్థవం తమైన చర్చలు నడిపిస్తారని,రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయో గపడే మంచి మంచి అంశాలను ఇక్కడ చర్చకు వచ్చేలా చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదే సందర్భంగా అయ్యన్నతో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని,తాను ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అక్కడ ఇన్‌ఛార్జి మంత్రిగా పనిచేశారని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. వినుకొండతో పాటు పల్నాడు ప్రాంతానికి ఆయన అనేకసార్లు వచ్చారన్నారు.తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వ దోపిడీ విధానంపై అయ్యన్న అలుపెరుగని పోరాటమే చేశారన్నారు.జగన్ ప్రభుత్వంలో చెత్తపై పన్ను వేసిన సందర్భంగా చెత్తపై కూడా పన్ను వేసిన ఏకైక వ్యక్తి జగన్ అంటూ ఘాటు విమర్శలు చేసిన వ్యక్తి అయ్యన్నపాత్రుడు అని,ఆ విషయాన్ని రాష్ట్ర ప్రజలూ మరిచిపోలేదన్నారు.ఇలాంటి కీలకమైన సమయంలో వైసీపీ అధినేత జగన్,ఆ పార్టీ ఎమ్మెల్యేలు సభకు రాకపోవడం దురదృష్టకరమన్న జీవీ సభా సంప్రదాయాలు పాటించాలనే కనీస సంస్కారం కూడా వారికి లేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంతో ఉన్నత ఆశయాలతో సభ్యులు ఈ సభలో అడుగుపెట్టారని, వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలనే ఆశతో, ఆకాంక్షతో,ఆశయాలతో వచ్చారని అన్నారు.చంద్రబాబు నాయకత్వంలో బాగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని, పేదరిక నిర్మూలన చేయాలనే ఉన్నత ఆశయంతో,ధ్యేయంతో సభలోకి అడుగుపెట్టిన సభ్యులు ఉన్నారన్నారు.వారందరి ఆకాంక్షలు నెరవేరే విధంగా అర్థవంతమైన చర్చలు జరుగుతూ ముందుకు వెళ్లాలని,ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## అన్నార్తులకు భోజన ప్యాకెట్లు పంపిణీ



సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వే స్టేషన్, తాలూకా సెంటర్ పరిసర ప్రాంతాలలోని అన్నార్తులకు దాత ఎస్.సుప్రజ పుట్టినరోజు సందర్భంగా భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కుమ్మరి దస్తగిరి మాట్లాడుతూ సంస్థకు దాతలు చేస్తున్న సహకారం ఎన్నటికి మరువలేనిదని అన్నారు.ఎన్నో సామాజిక కార్యక్రమాల ద్వారా దాతల సహకారంతో సంస్థ ముందుకు కొనసాగుతుందన్నారు. పేదలకు ఉచితంగా మెడికల్ క్యాంప్ నిర్వహించాలని సభ్యులు అందరూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, త్వరలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు క్యాలిబర్ జానీ, ప్రత్తిపాటి హరే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్స్ డిగ్రీ కాలేజీ జాబ్ మేళాలో 18 మంది ఎంపిక



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్ : జి.పి రెడ్డి గ్రూప్ స్కాలర్స్ డిగ్రీ కాలేజి (కే.హెచ్.ఎల్.కే, డిగ్రీ కాలేజి) కళ్లంటౌన్ షిప్ పిడుగురాళ్ల. శుక్రవారం రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు బల్క్ డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో దివిస్ లేబరేటస్ కంపెనీ లిమిటెడు కి చెందిన హెచ్.ఆర్ కొర్ర కృష్ణ స్కాలర్స్ డిగ్రీ కాలేజీ నందు క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకి కృష్ణ, గుంటూరు, పల్నాడు జిల్లాలు నుండి 94 మంది అభ్యర్థులు హాజరు కావటం జరిగినది. వీరిలో తమ యొక్క విద్యార్హతలు బట్టి వారి యొక్క కమ్యూనికేషన్స్ స్కిల్స్ ను బట్టి 42 మందిని ఎంపిక చేసి కంపెనీకి రిఫర్ చేయటం జరిగినది. అంతేకాకుండా ఎంపికైన వారు హైదరాబాద్ విశాఖపట్నం కాకినాడ తమ యొక్క ఇండస్ట్రీస్ ప్లాంట్స్ లో పనిచేయుటకు సిద్ధంగా ఉండాలి అని తెలియజేసినారు. ఈ విద్యార్థుల్లో స్కాలర్స్ డిగ్రీ కాలేజీ సంబంధించిన 18 మంది ఎంపిక కావటం స్కాలర్ విద్యాసంస్థల డైరెక్టర్, శ్రీనివాస్ రెడ్డి, మూలగొండ్ల. జగదీష్ రెడ్డి వాళ్లకి అభినందన తెలియజేశారు. ఇటువంటి క్యాంపస్ ప్లేస్మెంట్స్ ప్రతి సంవత్సరం స్కాలర్స్ డిగ్రీ కాలేజీ లో నిర్వహించడానికి సహాయ సహకారాలు అందిస్తున్న వివిధ కంపెనీల ప్రతినిధులకు ప్రిన్సిపాల్ ఆవుల జనార్ధన్ రావు ధన్యవాదాలు తెలిపారు.

## భట్లూరు పాఠశాలలో స్టూడెంట్ కిట్స్ పంపిణీ

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని భట్లూరు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ ను గ్రామ సర్పంచి ఈదర రామారావు చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగపరచుకుంటూ చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నేను బడికి పోతా కార్యక్రమం యొక్క షెడ్యూల్ ను విద్యార్థులకు, గ్రామస్తులకు తెలియజేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. బడి బయట పిల్లలు ఉన్నట్లయితే వారిని పాఠశాలలో చేర్చుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే ప్రేమ్ కుమార్, షేక్ మహబూబ్ సుభాని, పోపూరి యతీష్, పుట్ట వెంకయ్య, మందడపు సురేష్, అంగన్వాడీ కార్యకర్త రమాదేవి, చిలకా రాజేష్, తాళ్లూరి నాగేశ్వరరావు, మార్కపుడి ఏసుబాబు, చిలకా రాంబాబు, నారిశెట్టి శివయ్య, బలుసుపాటి కాశయ్య, తాళ్లూరి



శివయ్య, మేడ రామారావు, తాళ్లూరి సుస్మిత, చిలకా మౌనిక పాఠశాల పి ఎం సి కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టించండి

### - జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో తెలియజేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోట సాయి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , కొత్త గా విద్యాసంవత్సరం ప్రారంభమైంది ,విద్యా హక్కు చట్టాన్ని పల్నాడు జిల్లాలో అమలు పరచడంలో జిల్లా విద్యాశాఖ అధికారులందరూ వైఫల్యం చెందినట్లుగా అనిపిస్తున్నది. ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నారు, పుస్తకాలను అమ్ముతున్నారు, నచ్చిన పేర్లను బోర్డులపై ప్రచారం చేస్తున్నారు. ఇవన్నీ విద్యా శాఖ అధికారులకు కనపడటం లేదా , కనపడినా చూసి చూడనట్టు వ్యవహ రిస్తున్నారా...అని మండిపడ్డారు .విద్యాహక్కు చట్ట ప్రకారం ఆ విద్యాసంస్థలో ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో బహిరంగంగా



ప్రకటించాలి, స్కూల్ పేరు చివర ఏవిధమైన పేర్లను పెట్టకూడదు, ఏవిధమైన పుస్తకాలను, నోట్స్ లను అమ్మకూడదు. జిల్లాలో ఎన్నడూ లేని విధంగా అకాడమీలు పుట్టుకొచ్చి కొత్త రకం దోపిడీకి పూనుకుంటున్నాయి. దీనిపై విద్యార్థి సంఘాలు, పత్రికలు , ఈ సమస్యను గుర్తించి వెలుగులోకి తీసు కొస్తున్నా అధికారులకు మాత్రం ఎందుకు కనబ డటం లేదని , స్పందిం చకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నిస్తున్నాము. ఇప్పటికైనా అధికారులు అన్నీ విద్యాసంస్థలను ప్రత్యక్షంగా పర్యటించి, పరిశీలించి విద్యార్థులు వారి తల్లిదండ్రుల యొక్క అభిప్రాయాలను వినాలని కోరుతున్నాము.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అర్చకుల గౌరవ వేతనం పెంపు పై హర్షం వ్యక్తం

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్: ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం తరపున హామీ ఇచ్చినటువంటి బ్రాహ్మణుల గౌరవ వేతనం పెంపు ను, ఎన్నికల అనంతరం భారీ మెజార్టీతో విజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఇచ్చిన హామీలను అమలుకై తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ... పిడుగురాళ్ల పట్టణంలోని నాగుల స్వామి దేవాలయం నందు అర్చకులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , గురజాల నియోజకవర్గం శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ల పేర్లు మీదుగా గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగుల గుడి దేవస్థాన ధర్మకర్త గుదే నాగ సతీష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, టిడిపి నాయకులు, కొల్లి



తిరుపతిరావు, బిజెపి నాయకులు ఉమామహేశ్వరరావు, మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

రెంటచింతల, మేజర్‌న్యూస్ మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక ఆంజ నేయస్వామి మన్యం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త జిరావత్ నాగులు నాయక్ అనారోగ్యకారంగా మరణించారు, మృతదే హాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల ప్రకారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఆవల కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చవల చిన్ని యాదవ్ జీరావత్ నాగులు నాయక్ భార్య రమణ బాయ్ కి మట్టి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు అందజేశారు, అనంతరం వారు మాట్లాడు తూ పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, తదితరులు నివాళులర్పించారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కన్నా



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: గుంటూరు పార్లమెంటు సభ్యులు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ను ఆయన నివాసంలో సత్తెనపల్లి నియో జకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మర్యాదగాపూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.తన శాఖలపై పట్టు సాధించి,దేశ ప్రజలకు మంచి చేసేలా పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని సాయిబాబా గుడి ఆవరణలో నియోజకవర్గ వడ్డెర సంఘం కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు వేముల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కమిటీని నియమించటం జరిగింది.నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులుగా పల్లపు వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులుగా బత్తుల నరసింహారావు సెక్రటరీగా బత్తుల శ్రీనుమేస్త్రి,జాయింట్ సెక్రెటరీ భక్తుల వెంకటస్వామి,ట్రెజరర్ టౌన్ ఐదు మండలాలకు చెందిన ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలు రాబోవు ఐదు సంవత్సరాల కొనసాగుతాయని కమిటీ తీర్మానించింది అని వారు తెలిపారు.

# డీజీపీని కలిసిన ఎమ్మెల్యే అరవింద్ బాబు





పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఇలాంటి మొహమాటలకు పోకుండా ఉండాలని నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు అన్నారు.నూతనంగా నియమితులైన డీజీపీ ద్వారకా తిరుమల రావును మర్యాదపూర్వకంగా డీజీపీ కార్యాలయంలో కలిశారు.నియోజకవర్గంలో శాంతి భద్రతల గురించి వివరించారు.ఎన్నికల

### చట్టాన్ని ఉల్లంఘించే వారిని ఉపేక్షించొద్దని ఎమ్మెల్యే వినతి

అనంతరం జరిగిన గొడవల గురించి తెలిపారు.నియోజకవర్గంలో జరిగిన ఘటనలు,ఇతర పరిస్థితుల గురించి వివరించారు.ప్రజలకు మేలైన పాలన అందించే విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చూడాలని డా??చదలవాడ అరవింద బాబు కోరారు.

## నియోజకవర్గం కాపు అధ్యక్షుడుగా పాపిశెట్టి నరేష్ నియామకం

వినుకొండ, మేజర్‌న్యూస్

సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు వేల్పూరి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు శనివారం పల్నాడు జిల్లా అధ్యక్షులు లాయర్ నక్క రమణారావు వినుకొండ నియోజకవర్గం కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలో అధ్యక్షులుగా పాపిశెట్టి నరేష్ ను నియమించడం జరిగినది.అని తెలియజేశారు.లాయర్ నక్కా రమణ రావు మాట్లాడుతూ అందరికి సామాజిక న్యాయం,ఆర్థిక న్యాయం,రాజకీయ న్యాయం సాధించట,అవినీతిని అంతం చేయటం,రాష్ట్ర దేశ అభివృద్ధి కోసం రాజ్యాంగ రక్షణకు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి అందరిని కలుపుకొని పనిచేయాలని అన్నారు.అదేవిధంగా పదవిని బాధ్యతగా భావించి కాపుల సంక్షేమానికి,అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాపు నాయకులు ఆశ,మనోహర్ మల్లికార్జున్ నియోజకవర్గ కాపు నాయకులు పాల్గొన్నారు.



# మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు





వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గ మాలమహానాడు కమిటీ ఆద్వర్యం లో ఏనుగుపాలెం రోడ్ లోగల ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు శనివారం జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. వేడుకలలో భాగంగా కేక్ నీ కట్ చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో మానవ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు మాలల పక్షాన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేసి దళిత రత్న, అం బేద్కర్ ఫెలోషిప్ అవార్డులు అందుకొని నేటికీ ప్రతి మండల స్థాయి నాయకులతో నిరంతరం అందు బాటులో ఉండే పోరాటపటిమ కలిగిన జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ అన్నారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని రాష్ట్ర కమిటీ తో పాటు వినుకొండ నియోజకవర్గ కమిటీ కోరుకుం తుంది అంటూ అందరూ శుభాకాంక్షలు తెలియజే సారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షు లు కోండ్రు విజయ్,పల్నాడు జిల్లా ప్రధాన కార్య దర్శి రాయిని చిన్న,నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపా టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రచార కార్య దర్శి విప్పర్ల విజేంద్రరావు, నియోజకవర్గ గౌరవా ధ్యక్షులు ధారా ఎర్రయ్య, కొమ్మతోటి కృపారావు, నియోజ కవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే వెంకటరావు, శావ ల్యపురం మండలం మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి నూజెండ్ల మండలం ఉపాధ్యక్షులు మాలపాటి భాగ్య రాజు పల్లపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డు అదుపు లేకుండా రేషన్ బియ్యం మాఫియా

వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలో అక్రమ రేషన్ బియ్యం మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.ఏ పార్టీ వచ్చినా అంతా మా ఇష్టమే అంటూ రేషన్ మాఫియా దళారులు మాట్లాడుతున్నట్లు సమాచారం.మాఫియా ఏ పార్టీ అధికారంలో ఉన్న సిండికేట్ అయ్యి అధికారులకు తాయిలాలు ఇస్తూ తమ పని కానిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు.మరి ఏ పార్టీ వచ్చిన అనేకంటే గత ప్రభుత్వంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రేషన్ మాఫియా ఇష్టరాజ్యమైంది.రేషన్ బియ్యాన్ని అడ్డగోలుగా కొనుగోలు చేసి అక్రమంగా అమ్ముతుంటే స్థానిక అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రజల ప్రశ్నిస్తున్నారు. అదే తంతు ఎప్పటికీ కొనసాగుతుందని ప్రజలు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని నా అధికారులపై మండిపడుతున్నారు.వినుకొండ పరిధి మిల్లు ల లో బియ్యం రిసైకిల్ చేసి ఆతరువాత డంప్ చేసి లారీ ద్వారా లోడ్ చేసి రేషన్ బియ్యం తరలి వెళుతున్నప్పటికీ కూడా అధికారులు పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు



దారితీస్తుంది.ఇప్పటికైనా అక్రమ రేషన్ బియ్యానికి వినుకొండ పరిధిలో అడ్డుకట్ట వేయాలని పేదవాడి బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. నైరుతి రుతుపవనాల వలన భారతదేశంలో వర్షపాతం పొందని ప్రాంతాలు**
1. రాయలసీమ 2. తమిళనాడు
3. వాయువ్య రాజస్థాన్ 4. లడక్ ప్రాంతం
a)1,2 మరియు b) 2,3 మరియు 4
c) 1,3 మరియు 4 d) పైవన్నియు

**2. ప్రతిపాదన (A) : చోటా నాగపూర్ పీఠభూమిని "ఖనిజాల కాణాచి"అని పిలుస్తారు**
**కారణం (R) : దేశంలో అత్యధికంగా ఖనిజాలు ఈ ప్రాంతంలో లభిస్తున్నాయి**
(a) A మరియు (R) సరైనవే మరియు (A,R) కు సరైన వివరణ
(b) A మరియు (R) సరైనవే మరియు (A,R) కు సరైన వివరణ కాదు
(b) (A) నిజం కానీ (R) తప్పు
(d) (A) తప్పు కానీ (R) నిజం

**3. భారతదేశంలో అత్యంత ఎత్తు మీద ఉన్న రైల్వే స్టేషన్ ఏది**
(a) ఊటీ - నీలగిరి మౌంటెన్ రైల్వే
(b) సిమ్లా - సిమ్లా మౌంటెన్ రైల్వే
(c) ఘుమ్ - డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే
(d) కూనూర్ - కాంగ్రావ్యాలి మౌంటెన్ రైల్వే

**4. క్రింది వాటిని ఉత్తరంనుండి దక్షిణంగా అమర్చండి ?**
(a) కోరమాండల్ తీరం, ఉత్కల్ తీరం, సర్కార్ తీరం, వంగ తీరం
(b) ఉత్కల్ తీరం, వంగ తీరం, సర్కార్ తీరం, కోరమాండల్ తీరం
(c) వంగతీరం, ఉత్కల్ తీరం, సర్కార్ తీరం, కోరమాండల్ తీరం
(d) సర్కార్ తీరం, కోరమాండల్ తీరం, వంగతీరం,ఉత్కల్ తీరం

**5. క్రింది నదుల పొడవును బట్టి అవరోహణ క్రమంలో ఏది సరైన క్రమము**
(a) గోదావరి, మహానది, నర్మదా, తపతి
(b) గోదావరి, కృష్ణ, నర్మదా, మహానది
(c) నర్మదా, గోదావరి, తపతి, కృష్ణ
(d) కృష్ణ, గోదావరి, మహానది, తపతి

**6. భారతదేశంలో పులులు లేనటువంటి టైగర్ రిజర్వ్ ఏది?**
1. పలమావు - జార్ఖండ్
2. బుక్సా - పశ్చిమబెంగాల్
3. దంపా - మిజోరాం
(a) 1 మాత్రమే (c) 2 మాత్రమే
(b) 3 మాత్రమే (d) 1,2 మరియు 3

**7. క్రింది వాటిని జతపరచండి**

| పూర్వనామం | ప్రస్తుత నామం |
|---|---|
| 1. ఎలగందుల ఖిల్లా | a. నిజామాబాద్ |
| 2. ఇందూరు | b. ఖమ్మం |
| 3. పాలమూరు | c. కరీంనగర్ |
| 4. స్తంభాద్రి | d. మహబూబ్ నగర్ |

(a) 1-a,2-b,3-c,4-d (b) 1-c,2-a,3-d,4-b
(c) 1-d,2-c,3-b,4-a (d) 1-c,2-b,3-d,4-a

**8. క్రింది వానిలో కడెం నది పైన ఉన్న జలపాతాలు ఏవి**
(a) కుంతల జలపాతం, పొచ్చెర జలపాతం, గాయత్రి జలపాతం
(b) కుంతల జలపాతం, పొచ్చెర జలపాతం, బొగత జలపాతం
(c) కుంతల జలపాతం, గాయత్రి జలపాతం, ముత్యాధర జలపాతం
(d) కుంతల జలపాతం, మిట్టి జలపాతం, మల్లెల తీర్థం జలపాతం

**9. క్రింది వానిలో సరికాని జత ఏది?**
(a) టేకు - గోదావరి నది పరివాహక ప్రాంతం
(b) కలప గుజ్జు - సుగంధ పరిమళాలు
(c) వెదురు - కోయ జాతుల నివాసాలు
(d) సీతాఫలాలు - మహబూబ్ నగర్

**10. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి**
1. పిల్లలమర్రి అనేది ఒక పెద్ద మర్రిచెట్టు
2. ఈ మర్రి వృక్షం పరిమాణంలో భారతదేశంలోనే మూడవది
3. ఇక్కడే జింకల పార్కు ఉన్నది
4. ఇది మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నది
(a) 1 మరియు 4 (b) 1 మరియు 3
(c) 1,3 మరియు 4 (d)1,2,3 మరియు 4

**11. తెలంగాణ రాష్ట్రంలో లభించు ముఖ్యమైన పట్టు ఏది**
1. టస్సర్ పట్టు 2.మల్బరీ పట్టు
3. ఈరి పట్టు 4. మూంగపట్టు
(a) a,b (b) b,c
(c) a,b,c (d) a,b,c,d

**12. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకి సంబంధించిన కాలువ ఏది?**
1. సోమనాద్రి కాలువ 2. కాకతీయ కాలువ
3. లక్ష్మీ కాలువ 4. సరస్వతీ కాలువ
(a) 1,2 (b) 2,3
(c) 1,2,3 (d) 1,2,3,4

**13. క్రింది వాటిని జతపరచుము**
1. ఐసోహైట్ a. పీడనం, ఉష్ణోగ్రత గల సమాన ప్రాంతాలను కలుపుతూ గీసే రేఖలు
2.ఐసో బార్స్ b. సమపీడన ప్రాంతాలను కలుపుతూ గీయబడిన ఊహా రేఖ
3. ఐసోబాత్ c. సమాన సముద్ర లోతులను కలుపుతూ గీయబడిన ఊహా రేఖ




4. ఐసో బ్రాంట్స్ d. సమాన కాలాల్లో సంభవించే పిడుగులతో కూడిన తుఫానులను కలిపే ప్రదేశాలను కలుపుతూ గీసిన ఊహారేఖలు
(a) 1-d,2-c,3-b,4-a (b) 1-c,2-b,3-a,4-d
(c) 1-a,2-b,3-c,4-d (d) 1-d,2-b,3-c,4-a

**14. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (A): నీరు ఆవిరిగా మారడానికి కొంత శక్తి అవసరం ఆర్ద్రత నీటి ఆవిరిలో సప్తోష్ణంగా నిక్షిప్తమవుతుంది
కారణం(R): ఈ సప్తోష్ణం వాతావరణంలో అలజడులు తుఫానులు ఏర్పడడానికి కారణమవుతుంది
(a) A మరియు (R) సరైనవే మరియు (A,R) కు సరైన వివరణ
(b) A మరియు (R) సరైనవే మరియు (A,R) కు సరైన వివరణ కాదు
(b) (A) నిజం కానీ (R) తప్పు
(d) (A) తప్పు కానీ (R) నిజమైనది

**15. క్రింది వాటిని జతపరచుము**
1. కాంతి సంవత్సరం a. 250 మిలియన్ సంవత్సరాలు
2. కాస్మిక్ సంవత్సరం b. 149.5 మిలియన్ కిలోమీటర్లు
3. పార్సెక్ c. 9.3 X $10^{12}$ కిలోమీటర్లు
4. అష్టనామికల్ యూనిట్ d. 3.26 కాంతి సంవత్సరాలు
(a) 1-a,2-b,3-c,4-d (b) 1-d,2-c,3-b,4-a
(c) 1-c,2-d,3-b,4-a (d) 1-c,2-a,3-d,4-b

**16. క్రింది వాటిని జతపరచుము**
1. భూకంపాల అధ్యయనం a. రిక్టర్ స్కేల్
2. భూకంపాల నమోదు చేసేది b. సిస్మోగ్రామ్
3. భూకంపలేఖిని c. సిస్మోగ్రాఫ్
4. భూకంప తీవ్రతను కొలిచే d. సిస్మాలజీ
(a) 1-a,2-b,3-c,4-d (b) 1-d,2-c,3-b,4-a
(c) 1-c,2-d,3-b,4-a (d) 1-b,2-d,3-a,4-c

**17. సునామి అనగా అర్థ ?**
(a) ఓడరేవు, అలలు. (b) సముద్రం, తరంగాలు.
(c) సముద్ర అంచు, ప్రవహాలు (d) ఏది కాదు

**18. 1997 ఢిల్లీలోని ఉపహార్ గ్రాండ్ సినిమా థియేటర్ లో అగ్నిప్రమాదం జరుగుచున్నప్పుడు ఏ చిత్రం ప్రదర్శింపబడుతుంది ?**
(a) దబాంగ్ (b)క్రిష్
(c) బార్డర్ (d)పైవేవీ కాదు

**19. విపత్తు నిర్వహణకు సంబందించిన అన్ని విషయాలతో సమన్వయానికి జాతీయ స్థాయిలోని మంత్రిత్వ శాఖ నోడల్ శాఖగా ఉంటుంది.**
a) గృహ మంత్రిత్వ శాఖ b) శాస్త్ర సాంకేతిక శాఖ
c) రక్షణ శాఖ d) ఆర్థిక శాఖ

**జవాబులు**

1. ఆన్సర్ - d
**వివరణ** - నైరుతి రుతుపవనాల వలన భారతదేశంలో తమిళనాడు రాయలసీమ వాయువ్య రాజస్థాన్ లడక్ ప్రాంతాలలో వర్షం కురుపదు ఈశాన్య రుతుపవనాల వలన తమిళనాడులో అత్యధికంగా రాయలసీమ రాజస్థాన్ లో అత్యల్పంగా ఉంటుంది

2. ఆన్సర్ - a
భారతదేశంలో ఖనిజాలు ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న ప్రాంతం చోటా నాగపూర్ పీఠభూమి ఈ పీఠభూమిని ఖనిజాల కాణాచి ఖనజాల గిన్నె కనిజాల నెలవంక మరియు భారతదేశానికి హృదయం లాంటిది అని పిలుస్తున్నారు

3. ఆన్సర్ - c
భారతదేశంలో అత్యంత ఎత్తు మీద ఉన్న రైల్వే స్టేషన్ గ్రామ్ రైల్వే స్టేషన్ 2258 మీటర్ల ఎత్తు ఇది డార్జిలింగ్ హిమాలయన్ రైల్వేలో ఉన్నది.రెండో వృక్తి అయినది సిమ్లా మౌంటెన్ రైల్వే 2200 మీటర్లు

4. ఆన్సర్ - c
ఉత్తరం నుండి దక్షిణానికి వరుసగా
వంగతీరం - పశ్చిమబెంగాల్
ఉత్కల్ తీరం - ఒడిస్సా
సర్కార్ తీరం - ఆంధ్ర ప్రదేశ్
కోరమాండల్ తీరం - తమిళనాడు

5. ఆన్సర్ - b
నదుల పొడవు అవరోహణ క్రమంలో గోదావరి 1465 కిలోమీటర్లు కృష్ణ 1400 కిలోమీటర్లు, నర్మదా 1312 km మహానది 900 మీటర్లు

6. ఆన్సర్ - d
వివరణ భారత దేశంలో పులులు లేనటువంటి టైగర్ జోన్లు మూడు ఉన్నాయి. అవి పలమావు టైగర్ జోన్ - ఝార్కండ్, బుక్సా టైగర్ జోన్ - పశ్చిమబెంగాల్ జోన్, దంపా టైగర్ జోన్ - మిజోరాం

7. ఆన్సర్ -b
**జిల్లాల కొత్త పేర్లు మరియు పాత పేర్లు**
ఎలగందుల ఖిల్లా - కరీంనగర్
ఇందూరు - నిజామాబాద్
పాలమూరు - మహబూబ్ నగర్
స్తంభాద్రి - ఖమ్మం

8. ఆన్సర్ -a
కడెం నది పైన ఉన్న జలపాతాలు-కుంతల జలపాతం, పొచ్చెర జలపాతం, గాయత్రి జలపాతం
భోగత జలపాతం - వాజేడు నది పైన
ముత్యంధర జలపాతం - భూపాలపల్లి జిల్లాలో
మిట్టి జలపాతం - ఆసిఫాబాద్
మల్లెల తీర్థం - నాగర్ కర్నూల్ లో ఉన్నాయి

9. ఆన్సర్ -b
కలప గుజ్జుతో పేపరు తయారు చేస్తారు సుగంధ పరిమళాలకు ఉపయోగించేది శ్రీ గంధం చెట్లు

10. ఆన్సర్ -d
పిల్లలమర్రిచెట్టు భారతదేశంలో 3వ అతిపెద్దది ఇక్కడ జింకల పార్కు ఉన్నది, ఇది మెహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నది

11. ఆన్సర్ -c
తెలంగాణ రాష్ట్రాలలో టస్సర్ పట్టు, మల్బరీ పట్టు, ఈరి పట్టు లభిస్తుంది,మూంగా పట్టు అస్సాం లో లభ్యమవుతుంది

12. ఆన్సర్ - d
శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కి మూడు కాలువలు ఉన్నాయి 1. సరస్వతి కాలువ, 2. లక్ష్మీ కాలువ, 3. కాకతీయ కాలువ

13. ఆన్సర్ - c
ఐసోహైట్ - పీడనం తెలియచేసే రేఖలు
ఐసోబార్స్ సమ పీడన ప్రాంతాలను కలుపుతూ గీయబడిన రేఖలు
ఐసోబాత్ - సమాన సముద్ర లోతులను కలుపుతూ గీయబడిన రేఖలు
ఐసోబార్స్ బ్రాంట్స్ - పిడుగులతో కూడిన తుఫానులను కలిపే ప్రదేశాలను కలుపుతూ గీసే రేఖలు

14. ఆన్సర్ - a
వాతావరణం లో నీరు ఆవిరిగా మారడానికి ఆర్ద్రత నీటి ఆవిరిలో గుప్తోష్ణంగా ఉంటుంది వాతావరణం లో అలజడులు తుఫానులు ఏర్పడడానికి కారణం

15. ఆన్సర్ - d
కాంతి సంవత్సరం 9.3 X $10^{12}$ కిలోమీటర్స్
కాస్మిక్ సంవత్సరం 250 మిలియన్ సంవత్సరాలు
1 పారెసెక్ = 3.26 కాంతి సంవత్సరాలు
ఆష్ట్రనామిక్ యూనిట్ = 149.5 మి. కిలోమీటర్స్

16. సమాధానం: 2
వివరణ: భూకంపాలను అధ్యయనం చేయు శాస్త్రం సిస్మాలజీ, భూకంపాల నమోదు చేసే పరికరం భూకంపలేఖిని లేదా సిస్మోగ్రాఫ్, భూకంపాలు లేఖిని పై ఏర్పడే ఒక గ్రాఫ్ ని సిస్మోగ్రామ్
భూకంప తీవ్రతను కొలిచే పరికరం రిక్టర్ స్కేల్

17. ఆన్సర్ : a
సునామి జపనీస్ పదం, సు అనగా ఓడ రేవు లేదా రేవు. నామి అనగా అలలు అని అర్థం

18. ఆన్సర్ :c
వివరణ: 1997 సం. లో ఢిల్లీ లోని ఉపహార్ గ్రాండ్ సినిమా థియటర్ బార్డర్ సినిమా ప్రదర్శిస్తున్నారు షార్ట్ సర్క్యూట్ ద్వార అగ్ని ప్రమాదం సంభవించి 25 మంది మరణించారు. (ప్రేక్షకులు).

19. ఆన్సర్ a
J. D పంత్ కమిటీ నివేదికతో 2002 సంవత్సరంలో కేంద్ర వ్యవసాయ శాఖ నుండి కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖకు విపత్తు నిర్వహణను మార్చారు.



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ,
హైదరాబాద్.

# ఉపముఖ్యమంత్రి 'జనదర్బార్' ఏర్పాటు

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు హెల్ప్‌డెస్క్
## బాధితుల సమస్యలను నేరుగా విన్న పవన్

గుంటూరు జిల్లా

నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ప్రతిపక్షంలో ఉన్నా... అధికారపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేయడమే తన మొదటి ప్రాధాన్యం అని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మరోసారి నిరూపిం చారు. సమస్యలతో ఉన్న ప్రజలు తనను కలుసుకు నేందుకు ఎప్పుడొచ్చినా తాను వారిని స్వయంగా కలుస్తానన్న మాటను నిజం చేస్తూ ఉప ముఖ్యమంత్రి హోదాలో శనివారం జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకం గా మాట్లాడి వారి సమస్యలు నేరుగా విన్నారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. శనివారం మధ్యాహ్నం అసెంబ్లీ నుంచి తిరిగి వస్తూ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వెలు పల బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద ఆగి అక్కడే కూర్చొని బాధితుల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు. వారి కష్టాలను ఓపికగా విన్నారు. సమస్యల పరిష్కారానికి భరోసా ఇచ్చి పంపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి ఏవిధంగా వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారో ఇప్పుడు అదే స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు. వెంటనే వారి సమస్యలకు ఓ పరిష్కారం చూపే బాధ్యతను తీసుకున్నారు. బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి ..

**కుమార్తె అదృశ్యమైందని ఫిర్యాదు చేసి**

విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అనీ... ఆమెను ప్రేమ పేరిట ట్రాప్ చేశారని, గత తొమ్మిది నెలలుగా ఆమె జాడ తెలియడం లేదని భీమవరం నుంచి వచ్చిన శివకుమారి అనే బాధితురాలు పవన్ కళ్యాణ్ ముందు కన్నీటితో మొరపెట్టు కుంది. తమ కూతురు చదువుకునే విజయవాడ కమిషనరేట్ పరిధిలోనిది కావడంతో మాచవరం పోలీస్ స్టేషన్లో దీనిపై ఫిర్యాదు చేశామని, తమ కూతురు జాడ తెలిసినా పోలీసులు స్పందించడంలేదని వేదన చెందారు. జాడ తెలిశాక కూడా తమ బిడ్డను తమకు అప్పగించడం లేదని ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని చూపారు. వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచవరం సీఐకు ఫోన్ చేసి కేసు వివరాలు తెలుసుకున్నారు. దీనిపై చర్యలకు ఆదేశించారు. బాధితు లను పార్టీ ఆఫీస్ వాహనం లోనే మాచవరం పోలీస్‌స్టేషన్‌కు పంపించారు. మాచర్ల నియో జకవర్గం రెంటచింతల ప్రాంతానికి చెందిన మత్సకారుడు జంపయ్యను ఇంటి కోసం సొంత మనవళ్లే వేధిస్తున్నారని, హింసిస్తున్నారని జంపయ్య దంపతులు పవన్‌కళ్యాణ్‌కి విన్నవించుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పట్టించుకో వడం లేదని వాపోయారు. అక్కడున్న రెవెన్యూ, పోలీసు అధికారులతో మాట్లాడతామని పవన్‌కళ్యాణ్ హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లాకు చెందిన సువర్ణ తన కుమారుడికి బ్రెయిన్ ఆపరేషన్ కోసం ఆర్థిక సాయం అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు. జగయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో పని చేస్తున్న శ్రీ పాటి నాగరాజు అనే అవుట్ సోర్సింగు ఉద్యోగి తనను రాజకీయ పరమైన కారణాలతో కక్షకట్టి ఉద్యోగం నుంచి తొలగించారని, తనను ఆదుకోవాలని పవన్ కళ్యాణ్ కి వినతిపత్రం అందజేశారు. 30 మంది దివ్యాంగులు తమ సమస్యలను చెప్పుకునేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. వారందరితో ప్రత్యేకంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.






## ఆదరించిన ప్రజలకు రుణపడి ఉంటా : అరవింద బాబు



నరసరావుపేట మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ తొలిశాసన సభాపతి, టీడీపీ సీనియర్ నాయకులు కోడెల శివప్రసాదరావు లాంటి మహనీ యులు ఏలిన ప్రాంతం నుండి గెలిపించి చట్ట సభలకు పంపించిన పల్నాడు ప్రజల రుణం తీర్చుకో లేనిదని నరసరావుపేట ఎమ్మెల్యే డా॥చదలవాడ అరవింద బాబు అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా అసలు గెలుపు ఎరుగని నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండా ఎగరేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నియంతల మాదిరి కత్తితోనే సమాధానం చెప్పే వ్యక్తుల్ని మట్టి కరిపించి అతి సామాన్య కుటుంబం నుండి వచ్చిన నన్ను గెలిపించిన ప్రజల రుణం ఏమిచ్చి తీర్చుకోగలనన్నారు. వైద్యునిగా ప్రజల కోసం 30 సంవత్సరాలు పని చేశానని, కానీ, గత ఐదేళ్లుగా ప్రజల్లో తిరిగినపుడు వచ్చిన సంతోషం అమితమైనదని భావోద్వేగానికి గురయ్యారు. నియోజకవర్గ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేస్తానని, ప్రతి సమస్యనూ పరిష్కరించి చూపిస్తానన్నారు. గతంలో కమ్యూనిస్టు పార్టీ నుండి తాత మూడు సార్లు గెలిచారని, వారి వారసత్వాన్ని నిలబెట్టడమే కాకుండా వారి ఆశ యాల మేరకు ప్రజల కోసం పని చేసి అసలైన ప్రజా పాలన చూపిస్తా నన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో పరుగులు పెట్టించేందుకు పని చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మద్దతు ఇవ్వాలని డా॥చదలవాడ అరవింద బాబు ఆకాంక్షించారు.



## లేపాక్షి హస్తకళలకు..

# పూర్వ వైభవం తీసుకువస్తాం







**విదేశాల్లో లేపాక్షి షోరూంల ఏర్పాటు చేయాలనే ఆలోచన**

**వంద కోట్ల విక్రయాల టర్నోవర్ తో హస్తకళాకారులకు ఉపాధి**

**రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 22, మేజర్ న్యూస్ :** నిర్లక్ష్యానికి గురైన లేపాక్షి హస్తకళలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో దేశవిదేశాలలో లేపాక్షి షోరూంలను ఏర్పాటు చేసి వంద కోట్ల రూపాయల విక్రయ టర్నోవర్ తో హస్తకళాకారులకు జీవనోపాధి కల్పించి ఆధునాతన కళాకృతులను వినియోగదారులకు అందించేల చర్యలు తీసుకోబోతున్నట్లు రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. లేపాక్షి హస్తకళాకృతులను పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్‌లో గల లేపాక్షి ఎంపోరియంను సందర్శించి కళాకృతులను పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గతంలో లేపాక్షి హస్తకళలు ఎంతో ప్రాముఖ్యత గుర్తింపును సంతరించుకున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 లేపాక్షి షోరూంలతో పాటు ఇతర రాష్ట్రాలలో 3 షోరూంలు ఏర్పాటు చేసి హస్తకళాకృతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కళాకారులకు జీవనోపాధి కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హస్తకళలకు మార్కెట్ సౌకర్యం కళాకారులకు జీవనోపాధి కల్పించడంలో చూపిన నిర్లక్ష్యం కారణంగా లేపాక్షి షోరూంలో కొంతమేర విక్రయాలు మందగించడం తమ దృష్టికి వచ్చిందన్నారు. సామాన్యుల నుండి అగ్ర స్థాయి వినియోగదారులకు లేపాక్షి ఎంపోరియంలో అవసరమైన కళాకృతులు అందుబాటులో ఉంటాయన్నారు. లేపాక్షి షోరూంలకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రస్తుతమున్న లేపాక్షి షోరూంలను ఆధునీకరిచడంతో పాటు విదేశాలలో తెలుగువారు అత్యధికంగా నివాసముండే ప్రాంతాలలో లేపాక్షి షోరూంలను ఏర్పాటు చేసి కళాకారులను అందుబాటులోకి తీసుకువచ్చి మార్కెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వంద కోట్ల రూపాయల టర్నోవర్ లక్ష్యంగా ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా హస్తకాళాకృతులను రూపొందించేలా హస్తకళాకారులకు నైపుణ్య శిక్షణ అందించే దిశలో అడుగులు ముందుకు వేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో హస్తకళాకారులు ఇప్పటికి హస్తకళలపైఉన్న మక్కువతో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునే సైతం కళాకృతులను రూపొందించి మన సంస్కృతి సాంప్రదాయాలకు జీవంపోస్తున్నారన్నారు. అటువంటి వారికి ఉపాధి కల్పించి ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు జీవనప్రమాణాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. లేపాక్షి షోరూం సందర్శనలో మంత్రి వెంట రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ ఎం. బాలసుబ్రమణ్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. విశ్వ, లేపాక్షి ఓఎస్డీ ఐవీ లక్ష్మీనాథ్, మేనేజర్ ఎం. సురేష్, మార్కెటింగ్ మేనేజర్ శ్రీధరాచార్యులు, సిబ్బంది ఉన్నారు.









# ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం





**ఇబ్రహీంపట్నం, జూన్ 22, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి, కుటుంబ పోషణ కొరకు చేతి వృత్తి నైపుణ్యతను పెంపొందించడానికి ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరు నుండి విచ్చేసిన స్వప్న రామచంద్రన్ మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలని, కష్టమైన పరిస్థితుల్లో, అవసరతల్లో ఉన్నప్పుడు ఇతరుల మీద ఆధారపడకుండా జీవించడానికి మంచి నిర్ణయం తీసుకోవాలని, పట్టుదల ఉంటే కానిది లేదని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ నళిని ఆశాలత మాట్లాడుతూ ఈ కుట్టు శిక్షణ ద్వారా గ్రామంలో ఎంతోమంది మహిళలు మేలు పొందుతున్నారని తెలియజేశారు. కుట్టు పనిలో ఇంకా ఎక్కువ నైపుణ్యత సంపాదించుకొని తద్వారా కుటుంబాన్ని పోషించుకొనుటకు మంచి అవకాశం ఉంటుందని, మహిళలు విద్యారంగంలో వైద్యరంగంలో, ఆర్థిక రంగంలో ఎదుగుటకు ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని తెలియజేశారు. గ్రేస్ మినిస్ట్రీస్ పరిచర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత, పాస్టర్లు రాజేంద్రప్రసాద్, పాల్, మోజేష్, అబ్రహం, పెద్దలు యోహాను, ప్రభుదాసు, రవి, నాగరాజు, డేవిడ్ రాజు, కుట్టు శిక్షణ టీచర్ మరియమ్మ, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి పథకాలను

# ప్రజలకు చేరువచేయడంలో కృషిచేయండి



**పదోన్నతి పొందిన వీవీ ప్రసాద్‌కు కలెక్టర్ డిల్లీరావు అభినందనలు**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 22, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరువచేయడంలో సమాచార శాఖది కీలకపాత్ర అని.. సమర్ధవంతమైన సేవలు అందించి మరింత గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సమాచార శాఖలో పదోన్నతి పొందిన వీవీ ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వీవీ ప్రసాద్‌కు ఆ శాఖ అధికారులు ఆడియో విజువల్ సూపర్‌వైజర్‌గా పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన వీవీ ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమల్లో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నిలిచే సమాచార, పౌర సంబంధాల శాఖలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా విధి నిర్వహణలో మంచి ప్రతిభ చూపారంటూ అభినందించారు. జిల్లాలో ముఖ్య ప్రముఖులు, ప్రముఖులు, మంత్రులు, ఉన్నతాధికారుల పర్యటనల్లో సమావేశాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందజేయడంతో పాటు మీడియా ప్రతినిధులను సమన్వయపరిచి అటు అధికారులు, మీడియా ప్రతినిధుల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ఇకపై మరింత సమర్ధవంతమైన సేవలందించి జిల్లాకు, సమాచార శాఖకు వన్నె తీసుకొచ్చేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి పాల్గొన్నారు.

# విస్తృత అవగాహన కార్యక్రమాలతో డయేరియాకు అడ్డుకట్ట

**పారిశుద్ధ్యం, డ్రెయినేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టిపెట్టండి**

**క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**ఎప్పటికప్పుడు నాణ్యమైన సమీక్షలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**







**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 22, మేజర్ న్యూస్ :** విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా డయేరియాను సమర్ధవంతంగా అడ్డుకోవచ్చని.. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖల మార్గదర్శకాలకు అనుగుణంగా జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపట్టే మూడు దశల స్టాప్ డయేరియా క్యాంపయిన్ అమలు సన్నద్ధతపై దిశానిర్దేశం చేసేందుకు కలెక్టర్ డిల్లీరావు శనివారం వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, పంచాయతీరాజ్, మునిసిపల్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమ అమలుకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహణ, అయిదేళ్ల లోపు చిన్నారుల వివరాల సేకరణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ ట్యాబ్లెట్ల పంపిణీ తదితర అంశాలపై సూచనలు చేశారు. ప్రస్తుతం ఒకట్రెండు చోట్ల డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని.. ముఖ్యంగా చిన్నారులను చేతులను సరైన విధంగా కడుక్కోవడంపై జాగృతం చేయాలన్నారు. ప్రజలకు అందించే తాగునీరు కలుషితం కాకుండా అప్రమత్తతతో పకడ్బందీ కార్యాచరణను అమలుచేయాలన్నారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయడం, ఎప్పటికప్పుడు తాగు నీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా దృష్టిపెట్టి పారిశుద్ధ్య కార్యక్రమాలు సరైన విధంగా జరిగేలా చూడాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఎక్కడా నీరు నిలిచే పరిస్థితి లేకుండా చూడటంతో పాటు డ్రెయినేజీ వ్యవస్థలు సరైన విధంగా ఉండేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలను కూడా ముమ్మరం చేయాలని.. ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలన్నారు. నాణ్యమైన సమీక్షా సమావేశాలు జరగాలని సూచించాలరు. కలుషిత ఆహారం ముప్పుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా డయేరియా కేసులు నమోదైతే వారికి సరైన వైద్యం అందేలా చూడాలని.. ఇందుకు క్షేత్రస్థాయి వైద్యాధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సమావేశంలో డీఐవో డా. అమృత, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీఎస్ఈవో యూవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**జీజీహెచ్‌ను సందర్శించిన కలెక్టర్ డిల్లీరావు:**

కలెక్టర్ ఎస్.డిల్లీరావు శనివారం విజయవాడలోని న్యూ జీజీహెచ్‌ను సందర్శించారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలను పరిశీలించి.. రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. జగ్గయ్యపేటలో డయేరియా కేసులు వెలుగు చూడటం, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండటంలో భాగంగా న్యూ జీజీహెచ్‌లో ప్రత్యేకంగా 15 పడకలతో ఏర్పాటు చేసిన గ్యాస్ట్రోఎంటెరిటిస్ (జీఈ) విభాగాన్ని పరిశీలించారు. ఈ విభాగం ద్వారా రోగులకు అందే నాణ్యమైన వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. డి.వెంకటేష్ తదతరులున్నారు.

## నేడే కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని విగ్రహ కమిటీ కన్వీనర్ ఘంటశాల రాజమోహన్‌రావు (కన్నయ్య) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ విగ్రహావిష్కరణ చేస్తారని, విశిష్ఠ అతిధులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, ఆత్మీయ అతిధులుగా రాష్ట్ర తెలుగు దేశం పార్టీ వాణిజ్య కమిటీ అధ్యక్షులు పారేపల్లి రాకేష్‌లు పాల్గొంటారన్నారు. పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోశయ్య విగ్రహావిష్కరణకు ఆర్యవైశ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తప్పక విచ్చేసి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నాసా కాంటెస్ట్‌లో చైతన్య విద్యార్థుల విజయ భేరి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చైతన్య స్కూల్ విద్యార్థుల నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో రూపొందించిన ద్రోణ ప్రాజెక్ట్ జాతీయ స్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థులు మొదటి వరుసలో నిలిచారు. ఈ ప్రాజెక్టును 10 మంది విద్యార్థులు తయారు చేయగా విద్యార్థులందరిని స్కూల్ ప్రిన్సిపాల్ ఆదాల రమేష్ బాబు శనివారం స్కూల్ ఆవరణలో మెడల్స్, సర్టిఫికేట్స్, షీల్డ్ లతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విజయం వెనుక ఉన్న ప్రోత్సాహం కృషి ఎంతో గర్వించదగినదని అన్నారు. అందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం మురళీకృష్ణ, ఆర్ఐ రమేష్ బాబు, ఎకాడమిక్ కో ఆర్డినేటర్ అశోక్, డీన్ సుధాకర్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ శివాజి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు జాతీయస్థాయి గుర్తింపు




**వినూత్న కార్యక్రమాలు నిర్వహించి ఎన్‌సీపీసీఆర్ ప్రశంసలు అందుకున్న కలెక్టర్**

**30న న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డు అందుకోనున్న కలెక్టర్ డిల్లీరావు**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 22, మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అడ్డుకోవడంలో అత్యుత్తమ పనితీరు కనబరచడం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ)ల సంయుక్త కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలుచేయడంతో పాటు బాలల హక్కుల పరిరక్షణలో ప్రత్యేక దృష్టిపెట్టిన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు జాతీయస్థాయి గుర్తింపు లభించింది. ఈ మేరకు తాజాగా కలెక్టర్ డిల్లీరావుకు కమిషన్ నుంచి సమాచారం అందింది. దీంతో ఈ నెల 30న తేదీన న్యూఢిల్లీలోని రాజ్‌పథ్ ఏరియా, మౌలానా ఆజాద్ రోడ్డులో గల విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రశంసాపత్రం, అవార్డును అందుకోనున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యార్థులు సమష్టి భాగస్వామ్యంతో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో చేసిన కృషి ఫలితంగా జాతీయస్థాయి గుర్తింపు లభించింది. లైంగిక వేధింపులపై అవగాహన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలు అరికడుతూ బాలల హక్కుల పరిరక్షణలో వినూత్న కార్యక్రమాలు అమలుచేయడం, జిల్లాలో ప్రతి నెలా క్రమంతప్పకుండా నోడల్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ జాయింట్ యాక్షన్ ప్లాన్ పటిష్ట అమలుకు సమీక్షలు నిర్వహించడం, పోలీస్, మహిళా శిశు సంక్షేమం, చైల్డ్ లైన్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ తదితరాల ఉమ్మడి కృషితో మాదక ద్రవ్యాల వినియోగంతో ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన, చైతన్య కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రత్యేకంగా దృష్టిసారించారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఎదురయ్యే సమస్యలపై ప్రత్యేకంగా లఘు చిత్రాలను రూపొందించడం, వీధి నాటికలు, ర్యాలీలు, వైద్య శిబిరాలతో పాటు విస్తృత స్థాయిలో గోడ పత్రికలు, కరపత్రికలను రూపొందించి పాఠశాలలు, కళాశాలలతో పాటు సమాజంలోని వివిధ వర్గాలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయదారులపై ఉక్కుపాదం మోపి పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం జరిగింది. మాదకద్రవ్యాల వినియోగం పరంగా గుర్తించిన హై రిస్క్ ప్రాంతాలపై డేగ కన్ను పెట్టి, మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని డీ అడిక్షన్ కేంద్రానికి పంపి కౌన్సెలింగ్ నిర్వహించడంతోపాటు మాదకద్రవ్యాల అలవాటును విడనాడేలా చేయడంలో జిల్లా సఫలీకృతం కావడంతో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. జిల్లా యంత్రాంగంతో పాటు పోలీస్, టాస్క్‌ఫోర్స్, చైల్డ్‌లైన్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, నవజీవన్ బాలభవన్, సంయుక్త ఫౌండేషన్‌లను ఏకతాటిపైకి తీసుకొచ్చి జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిరోధంపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, అమలుచేయడంలో, బాలల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో సఫలీకృతమైన కలెక్టర్ ఎస్.డిల్లీరావును ప్రత్యేకంగా అభినందిస్తూ ఈ నెల 30న ఢిల్లీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందుకోవాల్సిందిగా ఆహ్వానిస్తూ బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) తాజాగా సమాచారం అందించింది.

# యువతకు అండగా ఉంటాం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆద్వర్యంలో ప్రతి శనివారం నిరుపేదలకు అందిస్తున్న అన్నసంతర్పన కార్యక్రమం శనివారం 50 వారాలు పూర్తి చేసుకుంది. కోడూరు రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆద్వర్యంలో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు,యువనాయకుడు మండలి వెంకట్రామ్ పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆద్వర్యంలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన అధినేత డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ బాటలో పేదలకు అన్నసంతర్పణ కార్యక్రమం చేయడం ఆదర్శనీయం అని రామ్, వివేక్‌లను అభినందించి సత్కరించి మాట్లాడారు. నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాది కల్పనకు కృషి చేస్తామని, నూతన ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు, రైతులకు సాగు నీరు అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట నాథ్, చెన్నగిరి సత్యనారాయణలు మాట్లాడుతూ

## 50 వారాలు పూర్తి చేస్తున్న డొక్కా సీతమ్మ అన్నసంతర్పణ

భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం కార్మికులకు అల్పాహారం, భోజనం సమకూర్చే కార్యక్రమం ప్రారంభించి నిర్విఘ్నంగా కొనసాగించడం అభినందనీయం అన్నారు. బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ టివి గిరి మాట్లాడుతూ ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మ లంక గ్రామాల నుండి వరద బాధితులకు ఆకలి అంటూ వచ్చిన వారికి అన్నదానం లేదనకుండా చేశారన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో గత 50 వారాలుగా నిర్విఘ్నంగా నిరుపేదలకు భోజన సదుపాయ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందానికి ప్రత్యేకంగా అభినందిచారు. ముందుగా మండలి వెంకట్రామ్ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బొప్పన బాణు, ఎస్.సి సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర, లింగా రెడ్డిపాలెం నాయకులు యర్రంశెట్టి దామోదర్‌రావు, పంచాయితీ వార్డు సభ్యురాలు మునిపల్లి శ్రీలక్ష్మీ, బచ్చు కృష్ణకుమారి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, నిరుపేదలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## పారిశుధ్యంపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి

నందిగామ, జూన్ 22, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల ప్రకారము ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా పట్టణములోని పలు ప్రదేశాలలో మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో మునిసిపల్ కమిషనర్ హేమ మాలిని శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా 2 వ వార్డులో పారిశుధ్య కార్యక్రమములు నిర్వహిస్తున్న ప్రత్యేక టీం పనులను పరిశీలించారు. డ్రెయిన్ ల వద్ద నున్న మంచినీటి పైప్ లైన్లు తొలగించి విడిగా ఏర్పాటు చేయాలనీ సూచించారు. డ్రెయిన్ లో తీసిన పూడికను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 11,14,18,19 వార్డులలో మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాలను పరిశీలించి యం.యల్ ఆయిల్, ఆయిల్ బాల్స్ వెక్టార్ కంట్రోల్ ప్రకారం వేయించాలని ఆదేశించారు.కాల్వలలో దోమల మందు పిచికారి చేయించడంతో పాటు సున్నం, బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## సత్యమ్మ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

నందిగామ, జూన్ 22, మేజర్ న్యూస్: మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 24వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు హుండీ కానుకల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య తెలిపారు, ఆసక్తిగల భక్తులు హుండీ కానుక లెక్కింపులో పాల్గొనవచ్చులని ఈవో తెలిపారు, ఈనెల 26వ తేదీ బుధవారం అంబారుపేట సత్యమ్మ అమ్మవారి ఆలయం వద్ద కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కుకు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో సీతారామయ్య తెలిపారు, ఆసక్తిగల వారు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చునని ఈవో తెలిపారు, నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో వేంచేసిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి,శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాలకు చెందిన భూములకు టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గంగాధర్ తెలిపారు. ఈనెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు పెద్దవరం ఆలయాల ప్రాంగణంలో ఆలయాలకు చెందిన య26.40 సెంట్లజరిగే భూముల కౌలు బహిరంగ వేలంలో ఆసక్తిగల రైతులు పాల్గొనవచ్చునని ఈవో గంగాధర్ తెలిపారు.

## బాలల హక్కులు, బాలల రక్షణ ప్రచారం




తిరువూరు మేజర్ న్యూస్: ఐడియాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శని వారం బాలల హక్కులు, బాలల రక్షణ ప్రచారంలో భాగంగా స్థానిక సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ లో బాల, బాలికలకు వాళ్ళ హక్కుల గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉప్పలపాటి చక్రపాణి, సంస్థ డైరక్టర్ శౌరి స్కూల్ సిబ్బంది, గర్ల్స్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ బుడుపుల పండు వరప్రసాద్, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ విద్యార్థులు గాలిబ్ భాష, ప్రభు రాజ్ కుమార్, ప్రవీణ్ లోహిత్ నారాయణ, బాలాజీ పాల్గొన్నారు.

## అంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో వేంచ్చేసి ఉన్న అంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. మాదివాడ వారి ఇలవేల్పు అయిన అంకాలమ్మ తల్లి వార్షిక జాతర మహోత్సవం శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని మండలి బుద్ధప్రసాద్ తనయుడు, యువ నాయకుడు మండలి వెంకట్రామ్, సాయి సుప్రియ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మాదివాడ శ్రీనివాస పెరుమాళ్ళు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి చీర, సారె సమర్పించగా మండలి వెంకట్రామ్ దంపతులు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారికి చీర, సారె సమర్పించగా ఆలయ కమిటీ నిర్వాహకులు మండలి వెంకట్రామ్ దంపతులను సత్కరించారు.

## నారాయణ ఇ టెక్నో స్కూల్లో ఫాదర్స్ డే సెలబ్రేషన్స్



నందిగామ, జూన్ 22, మేజర్ న్యూస్ : పట్టణంలో రైతుపేటలో గల నారాయణ ఇ టెక్నో స్కూల్లో ఫాదర్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులను ఏ విధంగా పూజించాలి. ఏ విధంగా గౌరవించాలి. ఉపాధ్యాయులు అవగాహన కల్పించి నేరుగా స్కూల్లోనే ఫాదర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఇ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ కుమారస్వామి పాల్గొని ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ.. నాన్న నిస్వార్ధంగా పిల్లల విజయం కోసం తప్పిస్తాడని, అతను చేసిన త్యాగాలు మోసిన బాధ్యతలు గురించి ఎన్ని చెప్పుకున్నా తక్కువేనని తెలిపారు. మీ నాన్నకు అందంగా శుభాకాంక్షలు చెప్పాలనుకుంటే ఇక్కడ ఎన్నో కోర్సు మెసేజ్లు ఉన్నాయి వాటిలో అందమైన మెసేజ్ ని ఎంపిక చేసుకుని మీ నాన్నకు పంపండని చెప్పారు. హ్యాపీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ గెలిచినప్పుడు పదిమందికి చెప్పుకునే వ్యక్తి నాన్న... ఓడినప్పుడు భుజాలపై తట్టి గెలుస్తావులే అని ఓదార్చే వ్యక్తి నాన్నఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమార స్వామి, య జి ఎం హరిష్, ఆర్ ఐ పవన్, ఆర్ &డి హెడ్ మారియ, ఈ కిడ్స్ కోఆర్డి నేటర్ హెబ్సిబా, హై స్కూల్ కోఆర్డినేటర్ రామకృష్ణ ఈఛాంబ్స్ కోఆర్డినేటర్ రోజా ఛాంబ్స్ ఏ ఓ మహేష్, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ చంద్రహారిక, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్రిశక్తి నిలయంలో వార్షిక ముగింపు ఉత్సవాలు



నందిగామ జూన్ 22 మేజర్ న్యూస్ : స్థానిక మునేటి తీరమున పల్లగిరి గట్టుపై గల త్రిశక్తి నిలయంలో వేంచేసి ఉన్న శ్రీకనకదుర్గ, శ్రీ కనక మహాలక్ష్మి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవార్ల వార్షిక మహోత్సవాలలో భాగంగా జరుగుతున్న శ్రీరాజశ్యామల సహిత రుద్ర యాగ మహోత్సవము ముగింపు సందర్భముగా శనివారం మహా పూర్ణాహుతి, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల శాంతి కళ్యాణ మహోత్సవము ఆలయ అర్చకులు రాజేష్ శర్మ కమిటీ సభ్యులు నిర్వహించారు. అనంతరము అన్న సమారాధన జరిగినది. అర్చకులు రాజేష్ శర్మ, శ్రీనివాస శర్మ, శివసాయి శర్మ పూజక్రాతువుల నిర్వహించారు. రాఘువాపురం, కమ్మవరపాలెం, పల్లగిరి, మగాల్లు,నందిగామ, చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలి మృతి



నందిగామ, జూన్ 22, మేజర్ న్యూస్: మండలం లోని ఐతవరం వద్ద జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు, సేకరించిన సమాచారం మేరకు నందిగామ పట్టణం అనాసాగరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ మెల్లం పూడి నరసింహారావు (51) స్వగ్రామం నుండిసైకిల్ పై కంచెల వద్ద పొలానికి వెళ్తుండగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న గుర్తులు తెలియని వాహనం ఢీకొన్నది, ఈ ఘటనలో నరసింహారావు డివెండర్ ఢీకొని మృతి చెందాడు, మృతుడు నరసింహారావుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా పట్టాభిషేకోత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వామి వారి పట్టాభిషేకోత్సవం వైభవంగా నిర్వహించారు. అవనిగడ్డ 3 వ వార్డులోని కోదండ రామాలయం 10 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆలయ కమిటీ ఆద్వర్యంలో కోదండ రామ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి పట్టాభిషేకోత్సవం నిర్వహించారు. ఆలయ పండితులు గ్రామంలోని భక్తులు కోదండ రాముణ్ని దర్శించుకుని అత్యంత వైభవోపేతంగా పట్టాభిషేకోత్సవం నిర్వహించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు భారీగా తరలిరావడంతో భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ స్వయంగా పర్యవేక్షించారు.

## విద్యార్థులకు నూతన బస్ పాస్‌లు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలలు, కళాశాలల విద్యార్ధిని విద్యార్థులకు బస్‌పాస్‌లు ఎపిఎస్ఆర్‌టిసి అవనిగడ్డ డిపోలో ఇవ్వడం ప్రారంభించడం జరిగిందని డిపో మేనేజర్ కె హనుమంతురావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు 10 వ తరగతి వరకు, బాలురకు 12 సంవత్సరాల వయస్సు వరకు ఉచిత బస్ పాస్‌లు విద్యార్థుల యొక్క నివేశిన స్థలం నుండి పాఠశాలకు (20 కి.మీ దూరం వరకు) ఉచిత పాస్‌లను తీసుకునేందుకు విద్యార్థులు పాఠశాల నుండి స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, పాస్‌పోర్డ్ సైజు ఫోటోలు రెండు తీసుకుని డిపోలో 50 రూ॥ రుసుము చెల్లించి ఈ పాస్‌లు ఏప్రిల్ 30,2025 వరకు ఉపయోగపడే విధంగా తీసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులు ఉచిత పాస్‌లను తీసుకోవాలని, అదే విధంగా హై స్కూల్, కళాశాల విద్యార్థులకు రాయితీ పాస్‌లు కూడా ఇవ్వడం ప్రారంభించడం జరిగిందని, రాయితీ పాస్‌లను 3వ వంతు చార్జీ మాత్రమే చెల్లించి పాస్‌లను పొందాలన్నారు. ఈ రాయితీ పాస్‌లు విద్యార్థులకు నివేశిన స్థలం నుండి 50 కి.మీ దూరం వరకు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు బస్ పాస్‌లతో ఆర్.టి.సి బస్సు సర్వీసులను వినియోగించుకోవాలని హనుమంతురావు కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**నందిగామ, జూన్ 22, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కేతవీరుని పాడు అంగన్వాడీ కేంద్రాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. దీనిలో భాగంగా చిన్నారులకు సర్టిఫికెట్లను అందించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్య రేణుక, సూపర్వైజర్ వెంకట్ రావమ్మ, కార్యకర్తలు మల్లేశ్వరి, ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

## డయేరియాపై ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన తాతయ్య



**జగ్గయ్యపేట, జూన్ 22, మేజర్ న్యూస్:** వెలగపూడి సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కలిశారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రబాలుతున్న డయేరియా వ్యాధిని అదుపు చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని తాతయ్య కోరారు. వెంటనే స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ జగ్గయ్యపేటలో డయేరియా వ్యాప్తి నిరోధానికి అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

### జిల్లాలో జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు

# 'స్టాప్ డయేరియా' క్యాంపెయిన్ నిర్వహణ



**ప్రజలు వారి ప్రాంతంలో పైప్ లైన్ లీకేజీలు గుర్తిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలి**

**కాచి చల్లార్చిన నీటిని తాగాలి**

**కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** డయేరియా నియంత్రణ కోసం జిల్లాలో జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు రెండు నెలలపాటు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహణకు కార్యాచరణ రూపొందించి, పటిష్టవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ శనివారం కలెక్టరేట్ లో మున్సిపల్ కమిషనర్లు, వైద్య, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి డయేరియా నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి కాలుష్యం కారణంగా డయేరియా బారిన పడే అవకాశం ఉందన్నారు. కావున తాగునీరు కలుషితం కాకుండా గ్రామాల్లో పట్టణాల్లో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు రెగ్యులర్గా తనిఖీ చేసి, క్లీనింగ్ చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు క్లీనింగ్ చేసినట్లు చుట్టుపక్కల వారితో సంతకం తీసుకొని వారి ఫోన్ నెంబర్ నమోదు చేయాలని, ఇందుకోసం రిజిస్టర్ నిర్వహించాలన్నారు. తాను స్వయంగా ర్యాండంగా తనిఖీ చేసి రిజిస్టర్లు పరిశీలిస్తామన్నారు. క్లీన్ చేశాక ట్యాంకులపై సరైన మూతతో మూసి ఉంచాలని, లేనియెడల బల్లి, పురుగులు వంటివి ట్యాంక్ లో పడి, మనకు తెలియ కుండానే తాగునీరు కలుషితం అవుతుందన్నారు. తాగు నీటిని సరైన విధంగా క్లోరినేషన్ చేయాలని, ఇది చాలా ప్రాముఖ్యం అన్నారు. నీటి శాంపుల్స్ పరీక్షలు జరపాలన్నారు. వాటిని బయోలాజికల్ ఎనాలసిస్ తప్పనిసరిగా, ఎక్కువసార్లు చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో వార్డు సచివాలయం ఎమినిటీస్ సెక్రటరీలు, గ్రామాల్లో వార్డు సచివాలయంలోని ఇంజనీర్ అసిస్టెంట్లు వారి పరిధిలోని పైపులైనులన్నీ తనిఖీ చేసి, లీకేజీలు ఉంటే అరికట్టి, మున్సిపల్ కమిషనర్లకు, ఎంపీడీవోలకు సంతకం చేసిన సర్టిఫికెట్ లు సమర్పించాలని, వారు వాటిని జిల్లా అధికారులకు పంపాలన్నారు. ప్రైవేట్ ఆర్ ఓ ప్లాంట్లలో కూడా నీటి పరీక్షలు జరపాలన్నారు. చేతులు శుభ్రం చేసుకోవడం, పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వంట సిద్ధం చేసే ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీలు గుర్తిస్తే, వెంటనే ఆ విషయం ఆయా పంచాయతీ కార్యదర్శులు లేదా ఎంపీడీవో లేదా మున్సిపల్ అధికారులకు తెలియజేసి మరమ్మత్తులు చేయించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు రెండు నెలల పాటు నిర్వహించే డఏరియా నియంత్రణ ప్రచార కార్యక్రమాన్ని ఐదేళ్ల లోపు చిన్నారులు ఎవరు డయేరియాతో చనిపోకూడదనే లక్ష్యంతో కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, ఆరోగ్య సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, ఈ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డీఈవో తహెరా సుల్తానా, డిపిఓ నాగేశ్వర నాయక్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి శివప్రసాద్, జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు బాలసుబ్రమణ్యం పి. వెంకటేశ్వరరావు, కే వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.





## అవకాశాలను ఉపయోగించుకోవాలి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా – నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు అన్నారు. శనివారం మచిలీపట్నంలోని నోబల్ కళాశాల ఎదురుగా ఉన్న బీడీ కార్మికుల సంఘం హాల్ లో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా విక్టర్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరు ద్యోగ యువతకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి దోహదపడే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ జాబ్ మేళా లో దాదాపు 150 మంది అభ్యర్థులు పాల్గొన్నారు అని వారిలో 53 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారు అని ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్‌ను అందజేశారు. జాబ్ మేళాలకు వివిధ కంపెనీల ప్రతినిధులు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఆఫర్ లెటర్ అందుకున్న ఉద్యోగులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన కార్యాలయ సిబ్బంది వివిధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో చర్చలు జరుపుతున్న మైన్స్ ఎక్సైజ్ జియాలజీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర. మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :

## బాల సదన్‌లో సమన్విత పుట్టినరోజు వేడుకలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన సహాయ సభ్యులు తూము రవీంద్ర మేన కోడలు దుర్గ సమన్విత పుట్టినరోజు వేడుకను బందరు లో గల బాల సదన్ లోని అనాధ బాలికల మధ్యన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ బాషా,తూము రవీంద్ర పాల్గొన్నారు.

# డయేరియా వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు

**జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్**

**డయేరియా పై ఉన్నతాధికారులతో సమీక్ష**

**డయేరియా బాధితులను పరామర్శించిన జేసీ**



**జగ్గయ్యపేట, జూన్ 22, మేజర్ న్యూస్:** డయేరియా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పలు నివారణ చర్యలు చేపట్టారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను పరామర్శించి వారు తీసుకున్న ఆహారం, నీరు అలాగే పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జే సి మాట్లాడుతూ డయేరియా కేసులను పరిశీలిస్తే ఒకే కారణంతో కేసులు వచ్చినట్లు కనబడటం లేదని, ఒక్కొక్క చోట ఒక్కొక్క కారణం కనిపిస్తుందని మంచి నీటి వల్లే డయేరియా వ్యాప్తి చెందిందని భావించడం లేదని, అలా నీటి వల్లే వ్యాప్తి



చెందితే డయేరియా ఉధృతి ఎక్కువగా ఉండేదని అన్నారు. డయేరియా వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ ఆసుపత్రిలో 15 మంది డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, కేసులు పెరిగితే బెడ్స్ కూడా అదనంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పలు గ్రామాల నుంచి నీటి శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించామని అన్నారు.ప్రజలు కూడా డయారియాపై అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాచి వడపోచిన నీటిని మాత్రమే తాగాలని బయట నుంచి ఆహారాన్ని తీసుకువచ్చి స్వీకరించవద్దని ఇంట్లోనే వేడిగా ఆహార పదార్థాలను తీసుకోవాలని నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తీసుకోవద్దని కొద్దిరోజులు మాంసాహారానికి దూరంగా ఉండాలని అన్నారు. అలాగే ఇంట్లో ఎవరికైనా డయేరియా లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా ఆర్ఎంపి ల దగ్గరకు వెళ్లకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు

**మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**

**ఇబ్రహీంపట్నం, జూన్ 22, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా ఆధ్వర్యంలోని రాష్ట్ర కమిటీ రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయాల శాఖమంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామిని కలిసి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల తరపున శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి బొకే అందించారు. అనంతరం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ముఖ్యమైన సమస్యల గురించి వాటి పరిష్కారమార్గాలతో కూడిన వినతిపత్రం అందించడం జరిగింది. సచివాలయ ఉద్యోగుల సమస్యల గురించి మంత్రి తో 15 నిముషాలు చర్చించగా అన్నీ అంశాల గురించి సావధానంగా విన్న మంత్రి త్వరలో సమస్యల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని, సీనియర్ అసిసిస్టెంట్ పేస్కేల్ కల్పించాలని, ఆలస్యంగా డిక్లేర్ చేసిన కాలానికి గాను అరియర్స్ చెల్లించాలని, నోష్నల్ ఇంక్రిమెంట్లు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ గ్రామ వార్డు సచివాలయాల ద్వారా సింగిల్ విండో రిక్రూట్మెంట్ సిస్టం ద్వారా చేసే అంశం పరిశీలించాలని, పూర్తి అదనపు బాధ్యతలకు అలవెన్స్ చెల్లించాలని, ఉద్యోగుల పై సింగిల్ అడ్మినిస్ట్రేటీవ్ కంట్రోల్ ఉండాలని ఇతర ముఖ్య



అంశాల గురించి వినతిపత్రం అందించి పరిష్కార మార్గాలను సైతం సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా, రాష్ట్ర కోశాధికారి బి.పుల్లారావు, రాష్ట్ర సమన్వయకర్త ఎం.శశిధర్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ యస్.కె.రహీం, కార్యనిర్వాహక సభ్యులు పి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతి

**కంచికచర్ల జూన్ 22 మేజర్ న్యూస్ :** భవన తదితర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును యథావిధిగా అమలు చేసి, గడిచిన ఐదు సంవత్సరాలుగా కార్మికులకు అందవలసిన నష్టపరిహారాలు, ఆర్థిక సహాయాలు తక్షణమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేసింది. బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి హరి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధుల బృందం శనివారం సాయంత్రం విజయవాడలో మంత్రిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. భవన నిర్మాణ రంగాన్నే నమ్ముకుని రాష్ట్రంలో సుమారుగా 45 రకాల వృత్తుల లో 35 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు జీవిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా వివిధ రంగాలలో పనిచేస్తూ ప్రమాదాల బారిన పడి కాళ్లు చేతులు విరిగి, చనిపోయి ప్రమాదాల బారిన పడిన కార్మికులకు, డెలివరీ అయిన మహిళా కార్మికులకు, అనారోగ్యం పాలైన భవన నిర్మాణ కార్మికులకు భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి రావలసిన నష్టపరిహారాలు ఆర్థిక సహాయాలు ఇవ్వకుండా నిర్మాణ కార్మికుల కుటుంబాలను గత ప్రభుత్వం రోడ్డున పడేసిందని పేర్కొన్నారు. 1214 సర్క్యులర్ ను ప్రవేశపెట్టి సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అమలు కాకుండా నిలుపుదల చేసిందని ఆరోపించారు. భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును యథావిధిగా అమలు చేసి గడిచిన ఐదు సంవత్సరాలుగా కార్మికులకు




అందవలసిన నష్టపరిహారాలు ఆర్థిక సహాయాలు తక్షణమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, బోర్డు నుండి అమలు జరగవలసిన అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలో వెలుగుల నింపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధిస్తామని సంక్షేమ పథకాలు యథావిధిగా అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు జి హరికృష్ణ రెడ్డి, కొప్పుల కుమార్, కోశాధికారి పి. వెంకట సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు సిద్ధారెడ్డి మధు, కోటేశ్వరరావు, తత్వాలు పాల్గొన్నారు.

# నో డౌట్ కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబే

**ఏజెండా కోసం కాదు, జెండా కోసం పనిచేసే నాయకుడు**

**నేరుగా చంద్రబాబే చైర్మన్ గా చెప్పిన టీడీపీ బంటు**

**పార్టీ మాటే శిరోధరం వసంత వేంట నడిచిన నిజమైన విధేయుడు**

**సొంత సామాజిక వర్గంం మొత్తం ఒకవైపు ఉన్న నమ్మిన జెండాకి కొమ్ము కాసిన నేత**

**కష్టకాలంలో పార్టీ జెండా మోసిన నిజమైన కార్యకర్త**



**అందరివాడు-అజాత శత్రువు-అందుకే అర్హుడు**

**ఇబ్రహీంపట్నం, జూన్ 22, మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో అనూహ్యంగా ఇరు పార్టీలు సమాన సీట్లతో ఎంపీ ఓటు వివాదంతో చైర్మన్ పదవి కోర్టులోనే ఆగిపోయింది. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం ఏర్పడటం, ఎమ్మెల్యే వసంత టీడీపీ తరఫున పోటీ చేయడం, అప్పటికే ఆయనతో 4 కౌన్సిలర్లు టీడీపీకి వెళ్ళటంతో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ టీడీపీ వసం అయినట్లే. అధికార ప్రకటనే ఆలస్యం. దీంతో చైర్మన్ పదవిపై కొన్ని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అసలు వివరాలు పరిశీలిస్తే నాడు టీడీపీకి ఎదురుగాలి వీస్తున్నప్పుడు సైతం చైర్మన్ పదవికి పోటీ చేయమని స్వయానా చంద్రబాబు ఫోన్ చేసి చిట్టిబాబు ను సూచించారు. ఆయన చైర్మన్గా అనుకోని టీడీపీ అగ్రనేతలు సైతం పనిచేసి మంచి ఫలితాలు సాధించారు. చైర్మన్గా చిట్టిబాబు, వైస్ చైర్మన్ గా శ్రీనివాస్, శ్రీలక్ష్మి లను ఖరారు చేశారు. ఇప్పుడు అనవసర చర్చ జరుగుతుందని టీడీపీ అగ్ర నేతల మనసులో మాట. చిట్టిబాబు అనే నాయకుడు పార్టీ కష్ట కాలంలో జెండా మోసిన నాయకుడని, వివాదరహితుడు, అజాత శత్రువు, అందరివాడు కాబట్టే ఆయనను చైర్మన్ అభ్యర్థిగా అధిష్టానం సైతం సూచిందని చెప్తున్నారు. ఆయన సొంత సామాజిక నేతలను సైతం ఎదిరించి గత ఎన్నికల్లో నమ్ముకున్న టీడీపీ పార్టీకి ప్రచారం చేసిన వ్యక్తి. ఇప్పుడు అంతా బాగున్న సమయంలో ఆయనను కాదనే ధైర్యం పార్టీ చేయదని, నమ్ముకున్న నాయకులకు అన్యాయం చేసే విధంగా టీడీపీ కి కానీ, చంద్రబాబు కానీ, వసంతకు కానీ లేదు అనేది నాయకుల భావన కాబట్టి ఇందులో ఏటువంటి సందేహము లేదు కొండపల్లి మునిసిపాలిటీ చైర్మన్ చిట్టిబాబే.

## గుళికలు తిని లారీ క్లీనర్ ఆత్మహత్య

**కంచికచర్ల జూన్ 22 మేజర్ న్యూస్ :** స్థానిక చెరువు కట్ట రోడ్డులో లారీ క్లీనర్ గా పనిచేస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. కంచికచర్ల పోలీసులు అందించిన సమాచారం మేరకు ఒంటి పులి మల్లేశ్వరరావు (26) లారీ క్లీనర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల కాలంలో భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడం, కుటుంబ ఖర్చులు నిమిత్తం అప్పులు చేయడం, అప్పులు తీర్చలేని పరిస్థితి రావడంతో శుక్రవారం గుళికలు తిని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం నందిగామ ప్రభుత్వాలు తరలించగా చికిత్స పొందుతూ మల్లేశ్వరరావు శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ మేరకు కంచికచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుడు నాగరాజు కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు నన్నపనేని.లక్షీనారాయణ ఐదు వేల రూపాయలు అందజేశారు.

## మాజీ సర్పంచ్‌కు నివాళులు



**ఇబ్రహీంపట్నం, జూన్22, మేజర్ న్యూస్ :** జూపూడి గ్రామ మాజీ సర్పంచ్ సాక్షి దినపత్రిక రిపోర్టర్ బాబు సతీమణి అవుటి రమాదేవి ఈనెల 16న స్వర్గస్తులైన సంగతి విదితమే. శనివారం కిలేశపురం గ్రామంలో ఆధరణ కూడిక ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జర్నలిస్ట్ లు పాల్గొని ఆమెకి నివాళులర్పించారు. సర్పంచ్ గాను చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మహిళా సర్పంచిగా గ్రామ అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు.

# వేదాద్రి - కంచల ఎత్తిపోతలను బాగు చేయండి





**పథకం పునరుద్ధరణ కొరకు 15 కోట్ల మంజూరుకు**

**సీఎం నారా చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖ**

నందిగామ, జూన్ 22, మేజర్ న్యూస్:వేదాద్రి–కంచల ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేసి రైతులకు తక్షణమే నీరు ఇవ్వాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖను సీఎం చంద్రబాబుకు, ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు అందజేసారు. శనివారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన పిమ్మట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అసెంబ్లీ లో కలిసి లేఖను అందజేసారు. ఈ క్రమంలో గత టీడీపీ హయాంలో నిరాటంకంగా సాగిన ఎత్తిపోతల పథకం వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మూలనపడిందని ముఖ్యమంత్రికి వివరించారు. నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని సౌమ్య కోరారు. గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకంపై దృష్టి సారించకపోవటం శోచనీయమన్నారు. అనంతరం జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ను ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలసి వినతిని అందించారు. నందిగామ అసెంబ్లీ నియోజకవర్గంలోని నందిగామ, చందర్లపాడు మండలాల్లోని ఆయకట్టు ప్రాంతంలో అత్యధికంగా సాగునీరు ఈ స్కీం ద్వారా అందుతోందని, గత వైసీపీ హయాంలో పంపుల వైఫల్యం, ఇతర పెద్ద మరమ్మతుల కారణంగా గత 3 సంవత్సరాల నుండి పనిచేసే పరిస్థితిలో లేదన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించడానికి, 17366 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించడానికి హామీ ఇవ్వడానికి వేదాద్రి – కంచల ఎల్ఐ స్కీమ్ పునరుద్ధరణ కోసం రూ.15.00 కోట్ల నిధులను మంజూరు చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు.

## మంత్రి దుర్గేష్‌కు "పెన్" శుభాకాంక్షలు

**మచిలీపట్నం మేజర్‌న్యూస్ :** "పెన్ "జర్నలిస్ట్ సంఘ శ్రేయోభిలాషి ఆంధ్ర ప్రదేశ్ క్యాబినెట్‌లో కీలక శాఖలకు మంత్రి కందుల దుర్గేష్‌కు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) శుభా కాంక్షలు తెలిపింది. పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా గురువారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని తన ఛాంబర్లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ కార్యదర్శి, "పెన్" రాష్ట్ర సంఘ అధ్యక్షులు బడే ప్రభాకర్, రాష్ట్ర సంఘ ట్రెజరర్ టీవీ రంగారావు, ఉపాధ్యక్షులు ఆవాల దుర్గాప్రసాద్ మంత్రి కందుల దుర్గేష్‌ను ఆయన చాంబర్లో కలిసి శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేశారు.



## గ్రామాలలో డయేరియా లక్షణాలు ప్రబలకుండా నివారణ చర్యలు







**వత్సవాయి జూన్ 22 మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెడికల్ హెల్త్ క్యాంప్ లో డయేరియా లక్షణాల కలిగిన బాధితులు చికిత్స పొందుతున్నారు. ప్రబలుతున్న డయేరియా కేసుల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నివారణ చర్యలు జాగ్రత్తలు తీసుకొనుటకు రీజనల్ ఆరోగ్యశాఖ అధికారి సలహాలు సూచనలను తెలియజేశారు. లింగాల గ్రామ మునేటినది నుండి రక్షిత త్రాగునీటి సరఫరా పైప్ లైన్ కు అనధికార నీటి కనెక్షన్లను కలిగి క్లోరినేషన్ కాకుండా త్రాగు నీరు ఉపయోగించుకోవడం వలన డయేరియా లక్షణాలు ప్రబల్లినట్లు వైద్యాధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ లీకేజీ నీటి సరఫరా వలన కాదు మరొక కారణమై ఉండొచ్చని గ్రామస్తులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. మక్కపేట గ్రామాన్ని వివిధ శాఖల అధికారులు జాయింట్ కలెక్టర్, ఆర్ డి ఓ, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, మండల అభివృద్ధి అధికారి, మండల తహసీల్దార్,డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బంది గ్రామంలో పర్యటించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డయేరియా పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారిచేసారు. మురుగు నీటి కాలువ పక్కనే త్రాగునీటి పైప్ లైన్ కూడా ఉంటుందని, మురుగునీటి కాలువలు లేవని, ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.







## సచివాలయంలో రాష్ట్ర భవిష్యత్ కోసం నడుంబిగించిన నాయకుల ఫోటోలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పెదయాదర పంచాయతీలో గ్రామసభ నిర్వహణ రాష్ట్ర భవిష్యత్ కోసం నడుంబిగించిన ఇద్దరు నాయకుల ఫోటోలు సచివాలయంలో పెట్టడం ద్వారా మొదలుపెట్టడం జరిగింది. ఇకనుండి వారంలో సోమవారం రోజంతా సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ జనసేన పార్టీ మండల అధ్యక్షులు పేద యాదర సర్పంచ్ గల్లా తిమోతి అన్నారు

**శ్రీరాం రాజగోపాల్ గెలిచిన సందర్భంగా**

## మొక్కు తీర్చుకున్న మార్తి రజని



**జగ్గయ్యపేట జూన్ 22 మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనవిజయం సాధిస్తే ఏడు శనివారాలు పాదయాత్ర చేసి తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి ని దర్శించి నూటకటి కొబ్బరికాయలు కొడతా అని మొక్కుకున్న జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన మార్తి రజని మొక్కుకున్నారు. ఈరోజు ఏడువ శనివారం కావటంతో పాదయాత్ర తో మార్తి రజని తన స్నేహితులతో కలిసి తిరుమలగిరి వెళ్లి నూటకటి కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన టిడిపి మహిళా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గాడ్యుయేషన్ డే



**గన్నవరం, (ఉంగుటూరు), జూన్ 22, మేజర్ న్యూస్ :** ప్రాథమిక దశలోనే చిన్నారులకు నాణ్యమైన విద్యను అందిస్తే వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తేలప్రోలు గ్రామ సర్పంచ్ లాం దిబోరా అన్నారు. గన్నవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో తేలప్రోలు 1 సెంటర్ అంగన్వాడి కేంద్రంలో శనివారం గాడ్యువేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దిబోరా మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అభ్యసించి ప్రైమరీ విద్యను పూర్తి చేసుకుని మండల పరిషత్ పాఠశాలకు వెళ్లడం అభినందనీయమన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క చిన్నారి అంగనవాడి సెంటర్లలో ప్రైమరీ స్కూల్ విద్యను పూర్తిచేసుకుని ప్రాథమిక పాఠశాలకు వెళ్లాలని, ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి పద్మాదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో జరిగే ప్రీస్కూల్ కార్యక్రమాలు పౌష్టికాహారం తదితర అంశాల గురించి వివరించారు. ఈ సంవత్సరం గ్రామంలోని 8 అంగనవాడి సెంటర్ల నుండి 15 మంది చిన్నారులను ఎంపీపీ స్కూల్‌లకు పంపడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృపా కుమార్, వార్డు సభ్యులు వింతా శ్రీనివాస్ రెడ్డి, ఎంఎస్ కామాక్షి, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు, చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.